# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 8 | జూలై , 2021 | పుటలు 20

## ఈ సంచికలో...


| | | | |
|---|---|---|---|
| 2 | • సమాజ వార్తవాహిని | 13 | • శ్రద్ధాంజలి |
| 3, 4 | • కీర్తి కిరీటాలు | 14, 15 | • వివాహ వేదిక |
| 4 | • సంపాదకీయం | 16, 17 | • ప్రతిభాస్థలి |
| 5 | • ముఖాముఖీ | 18 | • భువన కరణం |
| 6, 7 | • ఆలంబన క్షేత్రం | 19 | • మన సంపదలు |
| 8-13 | • సౌభ్రాతృత్వ పేజీలు | 20 | • ఐక్యవేదిక విశేషాలు |





ఈ రోజు

శిష్టకరణం ఐక్యవేదిక

**వార్షికోత్సవం**

తప్పక రండి

**ప్రత్యేక కార్యక్రమం**

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

జూలై 4, 2021, మధ్యాహ్నం 3:00 గం: ... గూగుల్ మీట్: https://meet.google.com/pdi-emvb-bco

## కొన్ని అస్వీకారాలు


ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు పేజీ 14లో).

# సమాజ వార్తవాహిని

## శిష్టకరణ ముఖ్యనాయకుల సమావేశం



6-6-2021 ఆదివారం సాయంత్రం 3గంటలకు సకాలంలో ప్రారంభమైన గూగుల్ ప్లాట్ ఫార్మ్ లో జరిగిన మన తెలుగురాష్ట్రాల కార్యవర్గ నాయకుల సమావేశం నాలుగుగంటలసేపు సుదీర్ఘంగా జయప్రదంగా జరిగింది.

తెలంగాణా రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ డి వి కృష్ణారావుగారు మరియు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం, కృష్ణారావుగారి అధ్యక్షతన ముందుగా గణపతి ప్రార్ధనతో ప్రారంభమైంది. తదుపరి గత సంవత్సరంలో దివంగతులైన రెండు వందలకు పైగా మన శిష్టకరణ పెద్దలు, బంధువులకు నివాళులర్పిస్తూ, సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదుపరి హాజరయిన ప్రతి సభ్యుడూ తమ ప్రసంగాన్ని వినిపించారు.

ప్రసంగించిన వారిలో సర్వశ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు గారు, జయబాబు గారు, యు జె యమ్ రావు గారు, బర్లి విజయ కుమార్ గారు, సుధాకర్ పట్నాయక్ గారు, బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు, రఘుపాత్రుని సాయిబాబాగారు, సదాశివునికృష్ణగారు, ఏ ఆర్ కే రావుగారు, బి ఆర్ యమ్ పాత్రో గారు, నౌపడ సత్యన్నారాయణ గారు, అనంతప్రసాద్ గారు, దండుమహంతి లక్ష్మణ రావుగారు, సదాశివుని వెంకటేశ్వర రావు గారు, గుమ్మా ఉమాశంకర్ గారు, అక్కుమహంతి రాజా గారు, మోటూరు నారాయణ రావు గారు,శ్రీనివాస్ పట్నాయక్ గారు, ఆర్ వి యన్ శర్మగారు, బలివాడ మల్లేశ్వరరావుగారు,డబ్బీరు వాసుగారు, సదాశివుని లక్ష్మణరావుగారు, బలివాడ హరిబాబుగారు, కుప్పిలి శ్రీనివాస్ గారు, కూరాడ పావని గారు, అరసాడ సత్యలక్ష్మి గారు, పివిటి రమణారావు గారు, పాల్తేరు బాలాగారు, పిఆర్ యస్ యస్ యన్ మూర్తిగారు, పోలాకిఅప్పారావుగారు ఇంకను హాజరయిన 42 మంది ప్రతినిధులందరూ ప్రసంగించారు.అయితే సాంకేతిక సమస్యలవలన కొంతమంది శిష్టకరణ విశిష్ట అతిథులు జాయినవలేకపోయారు.

బిఆర్ యమ్ పాత్రో గారు వివిధ ప్రాంతీయ సంఘాల పరిధిలో ఉన్న మన శిష్టకరణ డాక్టర్లను సంప్రదించి కరోనా హెల్ప్ లైన్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని తెలిపారు

బలివాడ హరిబాబు గారు విశాఖ జిల్లా సంఘం పటిష్టపరచాలని విన్నవించారు.

దండుమహంతి లక్ష్మణరావు గారు ఈ సారి జనరల్ బాడీ సమావేశం కాకినాడ లో జరపడానికి తమకు అవకాశం ఇప్పించవలసినదిగా కోరారు. మచిలీపట్నం కార్యవర్గ సమావేశంలో తదుపరి తుని లో జరపడానికి శ్రీనివాస్ పట్నాయక్ గారు ముందుకొచ్చినవిషయం తెలిసినదే.

సదాశివుని కృష్ణగారు కరోనా బాధితులకు సాయమందించడంలో శిష్టకరణ కార్పొరేషన్ ముందుండాలని, ఒక బాధ్యతగల డైరెక్టరు గా దాని విషయంగా చైర్ పర్సన్ దృష్టికి తీసుకుని వెళతానని తెలియపరిచారు.

సదాశివుని లక్ష్మణరావు గారు హైదరాబాద్ SWA వారు కృష్ణారావుగారి ఆధ్వర్యంలో శిష్టకరణాలకు కోవిడ్ హెల్ప్ లైన్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని వారి టీమ్ కు అభినందనలు తెలియజేసారు. అలాగే కరోనా సమయంలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, నమ్మకం కలిగి ఉండాలి. అపుడే ఇమ్యూనిటీ పెరుగుతుందని.. ఈ విషయంగా గతసంవత్సరం నుండీ ముందుకొచ్చి తన ఫోన్ నెంబరు అందరికీ తెలియపరిచి శిష్టకరణాలకు ఉచిత సేవలందించడానికి ముందుకొచ్చిన వైద్య సలహాదారు డా.కుప్పిలి సురేష్ గారికి, కరోనా బాధితులకు సేవలందజేస్తున్న కీర్తిపట్నాయక్ గారికి, రాజాం శిష్టకరణ సంఘం, టెక్కలి సంఘం, కంచరపాలెం సంఘం బలివాడ హరిబాబు గారు, బాసూరు శ్రీనివాస్ గారు, యం పీ గౌరీశ్వర రావు గారు, మన్యం బాబూ రావు గారు, పోలుమహంతి జగన్మోహన రావుగారి ఆధ్వర్యంలోని శ్రీకాకుళం రెడ్ క్రాస్ సంస్థ, వెల్లంకి పి వి వి ప్రసాద రావుగారు, మానాపురం సురేష్ కుమార్ గారు తదితరులు చేస్తున్న సేవలను కొనియాడి వారికి అభినందనలు తెలిపారు. వారికి తమవంతు విరాళాలు అందజేస్తున్న శిష్టకరణ దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

తదుపరి అధ్యక్షులవారి సూచనమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జరిగిన స్థానిక ఎన్నికలలో గెలుపొందిన మన శిష్టకరణ రాజకీయ నాయకులకు పదహారు మందికి సమావేశం తరపున అభినందనలు తెలిపారు.

వందనసమర్పణ తో సమావేశం ముగిసినది. ఈ సదుపాయం కల్పించిన గూగుల్ సంస్థవారికి ధన్యవాదాలు.

*సదాశివుని లక్ష్మణరావు*

## కొత్త ఓబిసీ కమిటీ సభ్యునికి శిష్టకరణ నాయకుల అభినందనలు


ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం ఒబిసి సాధన సమితి, విజయనగరం జిల్లా శిష్టకరణం సంఘం, చీపురుపల్లి శిష్టకరణం సంఘం, గజపతినగరం శిష్టకరణం సంఘం, గరివిడి శిష్టకరణం సంఘం, గుర్ల మరియు మెరకముడిదం శిష్టకరణం సంఘం, విజయనగరం శిష్టకరణం సంఘం మరియు సీతమ్మదార శిష్టకరణం సంఘం నాయకులు 27-6-2021 ఆదివారం నాడు విజయనగరంజిల్లా చీపురుపల్లి నియోజకవర్గం గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గారు జాతీయ ఓబీసీ కమిటీ 2021-22 లో సభ్యులుగా నియమితులయిన సందర్భంగా కలిసి అభినందనలు తెలియజేసినారు. సెంట్రల్ ఓబిసి జాబితాలో శిష్టకరణాలని చేర్చాలని అభ్యర్థించారు.




## కాయస్థలను అభినందించిన గుజరాత్ ఉప ముఖ్యమంత్రి

గుజరాత్ ఉప ముఖ్యమంత్రి శ్రీ నితిన్ భాయ్ పటేల్, సనాతన ధర్మంలో మానవులందరి పాపపుణ్యాల గురించి రాసిన శ్రీ చిత్రగుప్తుడి వారసులుగా కాయస్థ సమాజ్ యొక్క ప్రయాణాన్ని ప్రతిబింబించే కాయస్త్ చరిత్ర పై పుస్తకం విడుదల పై తన అభినందన సందేశాన్ని పంపారు.

రచయిత వివేక్ సక్సేనా (చీఫ్ ఎడిటర్ - యూత్ నేషన్ ఎక్స్ ప్రెస్, ప్రెసిడెంట్ - థియబుల్ మీడియా ఫోరం, నేషనల్ మీడియా ఇన్ ఛార్జ్ - ఆల్ ఇండియా కాయస్త మహాసభ), శ్రీ డి.వి.కృష్ణారావు గారు (ఎబికెఎం జాతీయ నాయకుడు), శ్రీ బి.ఆర్. ఎం. పాత్రోగారు (ఎబికెఎం ఎపి అండ్ టిఎస్ అధ్యక్షుడు) మరియు అవిలాల శ్రీధర్ (ఎబికెఎం ఎపి అండ్ టిఎస్ యూత్ ప్రెసిడెంట్) శ్రీ నితిన్ భాయ్ పటేల్ కు తన సందేశానికి కృతజ్ఞతలు తెలిపారు



NITIN PATEL
Deputy Chief Minister,
Gujarat State

No.: Finance/R.&B./H.&F.W./M.E./N.,K./C.P. 57/180/21

Finance, Roads and Building,
Health and Family Welfare,
Medical Education,
Narmada, Kalpasar,
Capital Project
Government of Gujarat,
Swarnim Sankul-1, 2nd Floor,
Sardar Bhavan, Sachivalaya,
Gandhinagar-382010
Date : 08.06.2021

शुभकामना संदेश

स्नेहीश्री,

कायस्थ समाज, जिसे सनातन धर्म में पाप और पूण्य का हिसाब लिखनेवाले धर्मराज भगवान चित्रगुप्त के वंशज माने जाते हैं, एसे गौरवपूर्ण समाज के इतिहास की पुस्तक "हिस्ट्री ओफ कायस्थ" प्रकाशित होने जा रही है, यह जानकर मुझे खुशी हुइ।

यह पुस्तक संपूर्ण भारत वर्ष में प्रसारीत हो और कायस्थ समाज के सभी के अतिरीक्त सब नागरिको को मार्गदर्शक एवम उपयोगी बना रहे एसी शुभकामना। यह पुस्तक के प्रकाशन हेतु सहायक एवम मार्गदर्शन करने वाले सभी को मेरा धन्यवाद।

आपका शुभचिंतक,
NZPatel
(नीतिन पटेल)

प्रति,
श्री विवेक सक्सैना
अध्यक्षश्री, राष्ट्रीय विचारशील मीडिया मंच,
६८-ए, क्रिष्ना सरोवर, इस्कोन मंदिर के नजदीक,
मानसरोवर, जयपुर (राजस्थान)

Resi. : Minister's Bunglows No. 20, Sector-20, Gandhinagar-382020
Ph. : 23259706, 23232491, 23221891 Vidhansabha : 079-23253194/23251058
Office : 079-23250106 to 23250110, 23238072-23248007 Fax : 079-23257616
E-mail : deputycmguj@gujarat.gov.in, nitinpateldycm@gmail.com

# కీర్తి కిరీటాలు

## డా. భీమారావు గారి కిరీటంలో మరో కలికితు రాయి

డా. రఘుపాత్రుని భీమారావు గారికి 10 వ సైన్స్ అండ్ టెక్నాలజీ అవార్డ్ 2021 లో "అవార్డ్ ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ రీసెర్చ్" ను బహుకరించారు.

ఎడ్యుకేషన్ ఎక్స్పో TV'S రీసెర్చ్ వింగ్,బెంగళూరు వారిచ్చిన యు ట్యూబ్ లింక్ లో వారి గురుంచి మరింత వివరాలు కలవు

https://youtu.be/oyxrzC4wBTM




## లాస్య గానం

చి. మణిపాత్రుని లక్ష్మీలాస్య (డాటరాఫ్ శ్రీ మణిపాత్రుని సత్యన్నారాయణ, ట్రెజరరు, గాజువాక శిష్టకరణ సంఘం) రాష్ట్రస్థాయి సంగీతపోటీలలో పాల్గొని ప్రశంసాపత్రం పొందినందుకు అభినందనలు తెలుపుదాం. - జె వి సి బాబు



## ఉపాధ్యాయిని ప్రతిభ




పాలకొండకు చెందిన సైన్సు ఉపాధ్యాయిని బి. ఉమామహేశ్వరి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించారు.

గత నెల 2న జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా తిరుపతికి చెందిన జీవవైవిధ్య రాష్ట్రశాఖ, ప్రాంతీయ సైన్సు సంస్థ సంయుక్తంగా జీవవైవిధ్యంపై చిత్రలేఖనం పోటీలను అంతర్జాలంలో నిర్వహించారు.

ఈ ఉపాధ్యాయిని వేసిన చిత్రానికి ప్రథమ బహుమతితో పాటు ఆ సంస్థ అధికారులు ధ్రువపత్రం, బహుమతిని పంపించారు.

రేగిడి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఈ ఉపాధ్యాయినిని ప్రధానోపాధ్యాయుడు రామినాయుడు, సర్పంచి కిమిడి రవిబాబు అభినందించారు.


## "రుబాబ్" లో మేజిక్ సాగర్

"రుబాబ్" సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తిచేసుకొని రిలీజ్ కు సిద్ధంగా ఉన్నట్లు డైరెక్టర్ గారు చెప్పారనీ, ఈ సినిమా లో హీరోయిన్ గార్కి ముస్లిం తాతగారు గా నటించటం చాలా ఆనందంగా ఉందనీ, కరోనా లాక్ డౌన్ తరువాత రిలీజ్ అయి విజయవంతం కావాలనీ ఆశిస్తున్నట్లు మేజిక్ సాగర్ గారు ఒక సందేశం లో పేర్కొన్నారు.



## శివుని గుడి పుస్తకం లో కృష్ణప్రసాద్ ఆర్ట్


నల్గొండ లో ఒక శివుని గుడిపై పుస్తకం విడుదల చేసారు. ఆ పుస్తకం కవర్ పేజీ ముఖ చిత్రంగా కృష్ణప్రసాద్ పట్నాయక్ గారు వేసిన ఆర్ట్ వర్క్... లార్డ్ శివ... ఫ్యామిలి ఆర్ట్ ను తీసుకున్నారు.




## బాబు రావుకు సర్టిఫికేట్ ఆఫ్ డెడికేషన్

ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలను ప్రోత్సహించినందుకు భారత ప్రభుత్వం శ్రీ సదాశివుని బాబూరావుకు సర్టిఫికేట్ ఆఫ్ డెడికేషన్ ఇచ్చింది.

లేఖ బృందం అభినందనలు.



my GOV मेरी सरकार

STAY HOME STAY SAFE

कौंसिल फॉर मीडिया एंड सेटेलाइट ब्रॉडकास्टिंग (सीएमएसबी)

COUNCIL FOR MEDIA AND SATELLITE BROADCASTING (CMSB)

(Regd. by Govt. of India under ITA 1882, Government of National Capital Territory of Delhi)

Certificate

Of Dedication

This Certificate Is Awarded To

Dr.Sadasivuni Babu Rao

Has Served Awareness Program of COVID-19. He/ She made a effort of best practices on prevention of Coronavirus Disease as specified by World Health Organization (WHO). He/ She Has Dedicated to Promote "Safety Against COVID-19 Awareness Program His/ Her Services Appreciated by all. We Wish Him/ Her to all success in future.

COVID-19 CORONAVIRUS

MEDVITO PHARMA (P) LTD

Dr. Bickey Bangari, Founder, Chairman

Dr. Chidatmika Khatua, President, Women Journalists Council, An Unit of Council for Media and Satellite Broadcasting (CMSB)


# కీర్తి కిరీటాలు

## సాయి సత్వికకు ప్రశంస

చి. 12-6-2021న జరిగిన కళా పోటీలో శ్రీకాకుళానికి చెందిన శ్రీ సదాశివుని వెంకట సత్యరావు కుమార్తె సదాశివుని సాయి సత్వికకు కసుల చిత్రకళ ఆర్ట్ అకాడమీ ప్రశంస సర్టిఫికేట్ ఇచ్చింది. ఏపి స్టేట్ బయో డైవర్సిటీ బోర్డ్ నిర్వహించిన జిల్లా స్థాయిలో పెయింటింగ్ పోటీలలో మే 2021 లో ఆమె తన కళకు ప్రశంస ధృవీకరణ పత్రాన్ని పొందింది.

లేఖా నుండి అభినందనలు.- జె వి సి బాబు




A.P. STATE BIODIVERSITY BOARD
(Department of Forest, Environment & Science Technology)
22 MAY 2021 BIODIVERSITY DAY A.P. BIODIVERSITY BOARD #For Nature We're Part of the Solution
INTERNATIONAL BIODIVERSITY DAY - MAY 22, 2021
Certificate of Participation
This is to certify that Mr. / Mrs. / Chy. Sadasivuni Sai Sathwika Institution sri Chaitanya school, srikakulam ~~East Godavari~~ District has participated in District Level Painting Competition on the occasion of International Biodiversity Day 22nd May - 2021.
Hearty Congratulations
Kesari Srinivasa Rao
District Coordinator
AP State Biodiversity Board
East Godavari District
Dr. D.Nalini Mohan IFS
Member Secretary
Made for free with Certify'em


CERTIFICATE OF APPRECIATION
The certificate is proudly presented to
Mr/Miss s. sai sathwika
for creatively expressing the concept of "world day against child labour" in the art competition organized by the SUREPALLI RAMULAMMA WOMEN'S WELFARE CHARITABLE TRUST and KASULA CHITRAKALA ART ACADEMY on 12.06.2021
S.Ravi Kumar
signature
CHAIRMAN
SUREPALLI RAMULAMMA WOMEN'S WELFARE CHARITABLE TRUST
Kasula Padmavathi
signature
CHAIRPERSON
KASULA CHITRAKALA ART ACADEMY

## ఈనాడు లో ఉమామహేశ్వరరావు కథ

ఈనాడు దినపత్రిక హాయ్ బుజ్జి లో శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు గారు పంపిన కథ "అనుకుంటే కానిది ఏమున్నది" ప్రచురించబడింది.


లేఖ తరఫున ఆయనకు శుభాకాంక్షలు. జె వి సి బాబు

## మూర్తికి కారామాస్టార్ కవన జ్ఞాపిక



తెలుగు వెలుగు సాహిత్య వేదిక అధ్యక్షులు మూర్తి కి ప్రముఖ కథా రచయిత. కారామాస్టర్ కవన జ్ఞాపికకు ఎంపికైరి. కథాబ్రహ్మగా వినుతికెక్కిన కాళీ పట్నం రామారావు స్మృతిపట్ల నివాళిగా కవితలను అహ్వానించగా మూర్తి పంపిన సాహితి పిపాసి కవిత ఎంపికై, వారి సంస్మరణ జ్ఞాపిక పొందారు.

ఈ మేరకు కృష్ణాజిల్లా, పెనుగంచిప్రోలుకి చెందిన మునియేటి రచయితల సంఘం వారు మూర్తి కి జ్ఞాపిక పంపించారు.


# అనుకుంటే కానిది ఏమున్నది!

ఒకప్పుడు విద్యాధరపురం పొలిమేరలో గురుకుల విద్యాలయం ఉండేది. దానికి అధిపతి త్రివేది ఆచార్య. అక్కడకు పలుప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి విద్య నేర్చుకుంటుండేవారు. విద్యాబోధనలో ఆదర్శ గురువుగా ప్రసిద్ధికెక్కాడు త్రివేది ఆచార్య.

ఒకసారి విద్యాధరపురం నుంచి గోవిందయ్య అనే రైతు తన కొడుకును తీసుకుని గురుకులానికి వచ్చాడు. గురువు త్రివేది ఆచార్యను కలిశాడు 'గురుదేవా! నా పేరు గోవిందయ్య. నేను ఒక సామాన్య రైతును. వీడు నా కొడుకు నందనుడు. చదువుపై శ్రద్ధ ఎక్కువ. తొందరగానే నేర్చుకోగలడు. ప్రస్తుతం మా పశువులను ఇక్కడే తమ గురుకులం చుట్టుపక్కల మేపుతున్నాడు. ఈ క్రమంలో మీ దగ్గర విద్యార్థులను చూసి.. తాను కూడా విద్య నేర్చుకోవాలని ఉబలాటపడుతున్నాడు. నా కొడుకును మీ శిష్యుడిగా స్వీకరించండి' అని వినయంగా అడిగాడు.

ఆ మాటలు విన్న ఆచార్యులు 'ఇప్పటికే నా వద్ద శిష్యుల సంఖ్య ఎక్కువగా ఉంది. ప్రస్తుతానికి అవకాశం లేదు. ఎలాగూ పశువులను కాస్తున్నాడు అని అంటున్నావుగా.. అది కూడా ఒక విద్యే. నా దగ్గర ఉన్న నాలుగు పశువులనూ మేపమని చెప్పు. నెలకింత అని జీతం కూడా ఇస్తాను' అని గురువు చులకనగా మాట్లాడారు. ఆ మాటలు విన్న గోవిందయ్య చిన్న బుచ్చుకున్నాడు. తన కొడుకును తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

నందనుడు మాత్రం పశువులు కాస్తూనే, ఆ గురుకులం విద్యార్థులు నేర్చుకునే విద్యలన్నింటినీ శ్రద్ధగా ఆలకించేవాడు. ఒకసారి వింధ్య పర్వతాల్లోని గురుకులం ప్రధాన గురువైన వేదదత్తుడు విద్యాధరపురం బయలుదేరాడు. దారిలో పశువుల కాపరి నందనుడిని చూశాడు. ఆ పిల్లాడు దక్షంగా శ్లోకాలు చదువుతూ పశువులను కాస్తున్నాడు. అది చూసి వేదదత్తుడు చాలా ఆశ్చర్యపోయాడు.

విద్యాధరపురం గురుకులానికి చేరుకున్న తర్వాత వేదదత్తుడు స్నేహపూర్వకంగా త్రివేది ఆచార్యని కలిశాడు. అక్కడ శిష్యులను చూసి సంతోషించాడు. ఆ పశువుల కాపరి గురించి వాకబు చేయాలని చూశాడు. కానీ.. 'ఆ పశువులు కాసుకునే కుర్రవాడి గురించి మనకెందుకులే' అని తేలికగా అన్నాడు త్రివేది ఆచార్య. ఇక మారు మాట్లాడలేకపోయాడు వేదదత్తుడు.

ఆరోజు అక్కడే బస చేసి మరుసటి రోజు వేదదత్తుడు తన గురుకులానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో నందనుడి గురించి తెలుసుకుని, ఆ బాలుడి తండ్రి అనుమతితో తనతోపాటు తీసుకెళ్లాడు. ఆ బాలుడు ఏకసంథాగ్రాహి అని వేదదత్తుడు తెలుసుకుని, సకల విద్యలూ నేర్పాడు. గురుకులంలో నందనుడే ప్రథముడిగా నిలిచాడు.

ఒకసారి విద్యానగర గురుకులంలో పాండిత్య పోటీలు జరిగాయి. అక్కడకు అనేక విద్యాలయాల నుంచి శిష్యులు పోటీలకు వచ్చారు. వారందరిలో నందనుడే ప్రతిభ చాటి ప్రథమస్థానంలో నిలిచాడు. ఒకప్పుడు పశువుల కాపరిగా ఉన్న నందనుడిని చూసిన త్రివేది ఆచార్యకు అంతులేని ఆశ్చర్యం వేసింది. మనసులో పశ్చాత్తాపం కూడా కలిగింది. నందనుని తీర్చిదిద్దినందుకు వేదదత్తుడిని అభినందించాడు. అదే సమయానికి అక్కడికి వచ్చిన నందనుడు వేదదత్తుడితోపాటు త్రివేది ఆచార్యకు కూడా పాదాభివందనం చేసి ఆశీస్సులు అందుకున్నాడు.


- బెహరా ఉమామహేశ్వరరావు

# సంపాదకీయం

## జూలై నెల - ఆషాఢమాసం విశేషాలు / ఆలోచనలు

కరోనా రెండవ దశ తగ్గుముఖం పట్టింది.

మరి మన పనులను తగు జాగ్రత్తలతో నిర్వహించుకునే సమయం ఆసన్నమైంది. మాస్క్ లతో, తగు దూరం పాటిస్తూ, అవసరమైన పనులకు మాత్రమే బయటకు వెళ్తూ, జాగ్రత్తగా ఉందాం. మనం ఆరోగ్యంగా ఉంటూ, మన వారు అందరూ ఆరోగ్యం గా ఉండడంలో తోడ్పడుదాం.



వ్యాధులు వచ్చిన తరువాత తగ్గించుకొనే ప్రయత్నం కంటే, వ్యాధులు రాకుండా చూసుకొనే ప్రయత్నం గొప్పది.

ధైర్యం,ప్రశాంతత, వాటికోసం చేసే భగవంతుని ప్రార్ధన....ఈ మూడూ ఉత్తమమైన గొప్ప వైద్యులు .

మన మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి. భగవంతుని ప్రార్ధన ద్వారా ప్రశాంతత కలుగుతుంది. ఎప్పుడైతే ప్రశాంతత వస్తుందో, అప్పుడే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. దేనినైనా జయించే స్థైర్యం వస్తుంది.ప్రశాంతత, ధైర్యం భగవంతుని ప్రార్ధన వలన తథ్యం.

మరి జూలై / ఆషాఢ మాసాలు లో వచ్చే క్రింది పండుగ రోజుల్లో భగవంతుని ప్రార్థిద్దాం. ఆరోగ్యంగా ఉందాం.

ఆషాఢ మాసంలో తెలంగాణలో బోనాలు ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఆంధ్ర ప్రదేశ్ లో గ్రామ దేవతల పండుగల మాదిరిగా, ఆషాఢ మాసంలో ప్రతి ఆదివారం ఒక్కొక్క ఊరిలో ఆయా గ్రామం / ప్రదేశం లో ఉన్న అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తారు.బోనాం అంటే భోజనం.

జూలై 12 వ తేదీన పూరి లో జగన్నాథ రథోత్సవం జరుగుతుంది.

జూలై 20 వ తేది తొలి ఏకాదశి

జూలై 24 వ తేది గురు పూర్ణిమ మరియు సింహాచలం లో శ్రీ వరాహ నరసింహ స్వామి గిరి ప్రదక్షణ.

లోకాః సమస్తాః సుఖినో భవంతు

*మీ బంధువు, అనంత ప్రసాద్*

# ముఖాముఖీ

## మన జాతిలో అలుపెరుగని యోధుడు, అవిరామ శ్రామికుడు

*పశ్చిమ బెంగాల్ లోని ఖరగపూర్ లో నివసిస్తున్న శ్రీ వాడడ ఉమా మహేశ్వర రావు గారు తన ప్రేరణ, స్ఫూర్తిదాయక స్వభావంతో దశాబ్దాలుగా మన సమాజానికి సేవ చేస్తున్న శిష్ట కరణ నాయకుడు మరియు ప్రముఖ న్యాయవాది.*

*అతను అన్ని అంశాలలో తనదైన శైలిని కలిగి ఉంటూ, అట్టడుగు వర్గాలకు సహాయం చేస్తుంటారు.*

**మీ జీవితపు మలుపు ఎలా జరిగింది?**

ఆ రోజుల్లో ప్రజలు సామాజికంగా వివక్షకు గురి అయ్యేవారు. వారికి న్యాయవాదిగాసేవ చేయాలని నిర్ణయించుకున్నాను.

నేను ఖరగ్‌పూర్ సబ్ డివిజనల్ కోర్టు మరియు మిడ్నాపూర్‌లోని జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించాను.

**మీ ఇతర ఆసక్తులు ఏమిటి?**

నాకు సాహిత్యం పట్ల ఆసక్తి ఉంది. నేను కవిగా, నాటక రచయితగా, రంగస్థల నటుడిగా, దర్శకుడిగా నా పాత్రలు పోషించాను. విశాఖపట్నం ఆల్ ఇండియా రేడియో నుండి ప్రసారం చేసిన కార్మికుల కార్యక్రమం లో ఏక పాత్రాభినయం "ప్రశాంత నిలయం" లో నటించాను. కొన్ని కవి సమ్మేళనాల్లో కూడా పాల్గొన్నాను.

**శిష్ట కరణం సామాజిక వర్గానికి మీరు చేసిన సేవలను తెలియచేయండి**

నేను శిష్ట కరణ సంఘం, ఖరగ్‌పూర్ తో గత 50 సంవత్సరాలనుండి వివిధ హోదాల్లో సేవలు అందిస్తూ, సంబంధం కలిగి ఉన్నాను. ప్రస్తుతం ముఖ్య సలహాదారుగా సేవలు అందిస్తున్నాను.

నేను ప్రధాన కార్యదర్శి గా ఉన్నప్పుడు అఖిల భారత శిష్ట కరణ సంఘం కార్యక్రమాలు ఖరగ్‌పూర్‌లో నాలుగు సార్లు నిర్వహించాను. జాతీయ స్థాయి కార్యక్రమాలైన మ్యారేజ్ బ్యూరో, ఓబిసి మీట్, అఖిల భారత శిష్ట కరణ మహిళా సదస్సులో దివంగత ఏ వి జగన్నాథ రావు, దివంగత ఎస్ వి రమణ మూర్తి పట్నాయక్, దివంగత కృష్ణమూర్తి పట్నాయక్, శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు, శ్రీ వి.మోహన్ రావు, శ్రీ డి.వి.కృష్ణ రావు, శ్రీ ఎస్.మురళి భగవాన్ మొదలైన ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

నేను అఖిల భారత శిష్ట కరణ సంఘం యొక్క వైస్ ప్రెసిడెంట్లలో ఒకడిగా పనిచేశాను. ప్రస్తుతం, అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్ట కరణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్నాను. 2020 సంవత్సరం లో జరగవలసిన మా SKA / Kharagpur యొక్క సెంటెనరీ సెలబ్రేషన్ ను అతిరథ మహరధులతో జరుపుకోవాలని భావిస్తున్నాము. ప్రస్తుత కరోనా సంక్షోభం కారణంగా ఈ కార్యక్రమం నిర్వహించబడలేదు. ఈ సంక్షోభ పరిస్థితులు పూర్తిగా తగ్గిన తర్వాత, మేము శతాబ్ది ఉత్సవాలను జాతీయ స్థాయిలో భారీ ఎత్తున నిర్వహిస్తాము.

**మన జాతికి సేవ చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది?**

నేను నా సంఘాన్ని మరియు దాని గొప్ప సంస్కృతిని ప్రేమిస్తున్నాను ఎందుకంటే నేను దాని అత్యున్నత స్థాయిని మరియు దాని స్వర్ణ యుగాన్ని చూశాను మరియు లేట్ ప్రహలాద్ పట్నాయక్ గారుతో సహా మా కమ్యూనిటీలోని అందరి ప్రముఖులతో కలవడం మరియు వారి అంకితమైన సేవలు మరియు మన సమాజం పట్ల వారి ప్రేమ, ఆప్యాయతలను చూశాను . రోజు రోజుకు మన సమాజంలో గొప్పతనం తగ్గుతున్నట్లు గమనించి నేను చాలా ఆందోళన చెంది, నా జాతికి ఏమైనా చేయాలని ఆలోచన నన్ను ఈ వైపు నడిపించింది.

**సంఘం కోసం మీ భవిష్యత్తు ప్రణాళికలు ఏమిటి?**

AIPSKA ద్వారా రాబోయే తరాల కోసం మన వారసత్వ సంపదను కొనసాగించడానికి భవిష్యత్ ప్రణాళికను తయారు చేయాలని అనుకుంటున్నాము. ప్రస్తుతానికి మన సామాజిక వర్గం చాలా క్లిష్టమైన దశలో ఉంది. మన కుటుంబాలలో 95% మందికి మన శిష్ట కరణ భాష తెలియదు. ప్రస్తుత తరం మన సామాజిక వర్గ ఆచార వ్యవహారాల నుండి తప్పుకుంటుంది. కొందరు ఇంటిపేర్లను వారి పేర్లతో కూడా ఉపయోగించడం లేదు. ఇది ఒక పరిణామ క్రమం అయింది. బంధువులను నిరాకరించడం, వారి ముదుసలి తల్లిదండ్రులను వారి విధికి వదిలివేయడం నిజంగా నన్ను బాధిస్తుంది. ప్రచార ఎజెండా మా లక్ష్యం కాదు. బాధల్లో ఉన్న అట్టడుగు ప్రజలను చేరుకోవాలి. హోదాలు, అధికారాలు ఆహారం ఇవ్వవు. ఫ్లెక్సీల సంస్కృతి, స్వీయ ప్రమోషన్లు సామాజిక స్థితి గతులను మార్చడానికి ఉపయోగపడవు.

మన సమాజిక వర్గానికి గొప్ప సేవ చేయాలనే ఏకైక ఉద్దేశ్యంతో సుమారు 20 నెలల క్రితం అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్ట కరణ సంఘం (AIPSKA) ప్రారంభించబడింది. కోవిడ్ కారణంగా మేము ఆన్‌లైన్ వినోద కార్యక్రమాలతో ప్రారంభించాము. భారీ స్పందన వచ్చింది.

మా సంఘ ప్రధాన పోషకుడు గౌ ll శ్రీ జి.ఎస్.పట్నాయక్ గారు సామాజిక సేవలను ప్రారంభించాలని, పేద అమ్మాయిలకు వివాహాలు ఏర్పాటు చేయాలని, పేద విద్యార్థులకు విద్యను అందించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. వాటి అమలుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

మన కమ్యూనిటీలోని పేద సభ్యులకు సామూహిక ఉపనయన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని మేము భావిస్తున్నాము.

**శిష్ట కరణ కమ్యూనిటీ గురించి మీ ఆలోచనలు?**

నేను రాబోయే రోజుల్లో ఒక శక్తివంతమైన శిష్ట కరణం కమ్యూనిటీని చూడాలనుకుంటున్నాను. మన విద్యావంతులు, ప్రతిభావంతులైన యువకులు, వైద్యులు, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, పరిశోధకులు, కార్పొరేట్ యువకులు మన సమాజ వ్యవహారాల అధికారంలోకి రావాలి. వారు మన సమాజాన్ని అన్ని దిశలకు, ఉన్నత స్థితికి మరియు కొత్త పుంతలు తొక్కిస్తూ తీసుకెళ్లాలి. వారు మన కమ్యూనిటీ విద్యార్థులకు సరైన వృత్తిని, వారి అధ్యయనాలకు సరైన సంస్థలను ఎన్నుకోవడంలో సహాయం చేయాలి. ప్రస్తుతం మన యువకులు దిశ నిర్దేశం లేనివారిగా గుర్తింపబడ్డారు వారికి అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలు మరియు అవకాశాలను చేజిక్కించుకొనే మార్గాల గురించి తెలియజేయాలి. ఈ ప్రయోజనం సిద్ధించడం కోసం, మన మేధావులచే కొన్ని "కన్సల్టెన్సీ గ్రూపులు" ఏర్పడాలని నా సలహా. మన సమాజంలో యువకులు ఉద్యోగాల కోసం పరిగెత్తకుండా మరియు జాబ్‌మెలా లేదా ఏదైనా కన్సల్టెన్సీ సేవా కార్యాలయాల ముందు ఉద్యోగాల కోసం వరుసలో నిలబడకుండా వారికి ఉద్యోగాలు వచ్చే విధంగా మన కన్సల్టెన్సీ గ్రూపులు యువకులకు మార్గదర్శకత్వం చేయాలి.

రెండవది, ఎటువంటి మౌలిక సదుపాయాలు మరియు నిర్దేశం లేకుండా పనిచేస్తున్న "శిష్ట కరణ మ్యారేజ్ బ్యూరోస్" యొక్క వ్యవస్థ.

2006 సంవత్సరంలో దివంగత కృష్ణ మూర్తి పట్నాయక్ గారు దీనిని "శిష్ట కరణ మ్యారేజ్ బ్యూరో" పేరిట ప్రారంభించినప్పుడు, చట్టపరమైన సమస్యలను నివారించడానికి పేరును "శిష్ట కరణ వివాహ సమాచారం బ్యూరో" గా మార్చమని సూచించాను. వారు ఆ పేరును ఆ విధంగా మార్చారు.

పిల్లల తల్లితండ్రులు వివాహ యోగ్యమైన పిల్లల పేర్లను మ్యారేజ్ బ్యూరో లో నమోదు చేసుకోవడం లో చూపిస్తున్న ఆసక్తి మరియు ఆతృత, తరువాత వారి విహాలు - తత్సంబంధ చర్చలు జరుగుతున్నప్పుడు, లేదా వివాహం జరిగినప్పుడు లేదా తమకు కావలసిన అంచనాలను తెలియచేయడం లో బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ, ఎటువంటి సమాచారం (ఫీడ్ బ్యాక్ ) ను మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు ఇవ్వడం లేదు అని మనం గమనించవచ్చు, ఈ విరామం లేని యుగంలో, అతి కష్టంతో బ్యూరోలు ఉచిత సేవలను అందిస్తున్నాయన్నది బహిరంగ రహస్యం. మ్యారేజ్ బ్యూరో వారి జాబితా నుండి పది మంది అభ్యర్థులలో, రెండు వివాహాలు జరిగితే లేదా స్థిరపడితే, బ్యూరో నిర్వాహకులు తమ కృషి ఫలిస్తుంది అని సంతోషిస్తారు, కాని తల్లిదండ్రులు ఎవరూ ఎటువంటి సమాచారం నిర్వాహకులకు ఇవ్వరు. ఇది చాలా దురదృష్టకర విషయం.

వీటిని అధిగమించడానికి నా సలహా:

వివాహ యోగ్యత కలిగిన పిల్లల సమాచారం నమోదు చేసుకునే ముందు, మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు తల్లిదండ్రులు నుండి వారికున్న అంచనాల గురించి, వివాహం కుదిరిన తరువాత/ వివాహం జరిగిన తరువాత సమాచారం ఇస్తామని లిఖితపూర్వక హామీని తీసుకుంటే మంచిది.

రిజిస్ట్రేషన్‌కు ముందు అభ్యర్థులు వివరాలు మరియు వారి కుటుంబ నేపథ్యాలను స్థానిక శిష్ట కరణ అసోసియేషన్ల సహాయంతో క్రాస్ చెక్ చేయాలని నేను సూచించాను, తద్వారా ఎటువంటి సమస్య ఉండకూడదు. ఖరగ్‌పూర్‌లో జరిగిన ఆల్ ఇండియా శిష్ట కరణ అసోసియేషన్ సమావేశాలలో నేను ఈ సలహా చెప్పాను., కానీ కొన్ని నిర్వాహక కారణాల వలన ఈ ప్రక్రియ ఇంకా అమలు జరగడం లేదు.

### వాడాడ ఉమామహేశ్వర రావు



స్వస్థలము: శ్రీకాకుళం. పూర్వీకులు వాడాడ గ్రామానికి చెందినవారు.

పుట్టి పెరిగింది: ఖరగ్‌పూర్

తండ్రి: దివంగత వాడాడ ఈశ్వర్ రావు పట్నాయక్. 1942 లో ఖరగపూర్ లో రైల్వే లో చేరిక, S.E. రైల్వేలో హెడ్ క్లర్క్‌గా పదవీ విరమణ.

తల్లి: దివంగత అప్పల నరసమ్మ. గృహిణి

ప్రాథమిక విద్య: S.E. రైల్వే హయ్యర్ సెకండరీ స్కూల్. గ్రాడ్యుయేషన్ & పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్య: కలకత్తా యూనివర్సిటీ. లా డిగ్రీ: కలకత్తాలోని సురేంద్రనాథ్ లా కాలేజీ (గతంలో లార్డ్ రిపోన్స్ కాలేజీ అని పిలిచేవారు)

కుటుంబ వివరాలు: శ్రీమతి నిర్మల, స్వర్గీయ కుప్పిలి జగన్నాథ రావు, శ్రీకాకుళం గారి అమ్మాయి. ఒక కుమార్తె, శైలజ, MCA., సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బెంగళూరు. ఒక కుమారుడు అభిషేక్ కుమార్, బి.ఇ (మెకానికల్), కోడలు ప్రియాంక. B.E., (మెక్), పేరున్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేశారు, మనుమలు రిషిత, రిధిమా మరియు అశ్విక్ కుమార్, అబుధాబీలో నివసిస్తున్నారు.

ఈ విధంగా అమలు పరిస్తే, వివాహం తర్వాత వచ్చే చట్టపరమైన సమస్యలను తగ్గించవచ్చు.

మన ప్రజలకు విభిన్న మార్గాల్లో సేవ చేయడానికి చాలా సమూహాలు ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఇది నిజంగా మన ఐక్యతకు మంచి సంకేతం. అందరూ తమ తమ రంగాల్లో చురుకుగా ఉన్నట్లు తెలుస్తుంది. మన విలువైన సమాజ సంప్రదాయాన్ని, మన గుర్తింపును పరిరక్షించడానికి మరియు రక్షించడానికి అందరూ ఎంతో ఆసక్తి చూపుతున్నారని తెలుసుకొని ఆనందంగా ఉంది. నిజంగా ఇది మంచి శుభ పరిణామం.

"కలం స్నేహితుల కళా వేదిక" లో సుమారు 250 మంది కవులు, రచయితలు, గాయకులు ఉన్నారు. కవుల, రచయితల సాహిత్య ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి వారు చక్కని వేదికను సృష్టించారు. వారు విజయానికి పరాకాష్ట సాధించారు. అదృష్టవశాత్తూ, నేను కూడా ఆ గ్రూప్ లో చురుకైన సభ్యుడిగా ఉన్నాను.

మన అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్ట కరణ సంఘం కార్యక్రమాలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రియమైన కమ్యూనిటీ సభ్యుల నుండి భారీ స్పందన వస్తోంది. వారు మా కార్యక్రమాలలో క్రమం తప్పకుండా పాల్గొంటున్నారు. వారు మన అసోసియేషన్‌లో సభ్యులు కావడం ద్వారా మరియు కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా, ఇంతకాలం దూరమైన మధురానుభూతిని ఆస్వాదిస్తున్నారు. ఇంకా క్రొత్త క్రొత్త ఆలోచనలు ఉన్నాయి, అవి త్వరలో అమలు చేయబడతాయి. ఈ మధ్యనే నిర్వహించబడిన మా “జీవన తరంగాలు” కార్యక్రమం మంచి ప్రశంసలను సాధించింది.

**చివరిది కాని తక్కువ కానిది అయిన ప్రశ్న: దయచేసి “లేఖ” పై మీ అభిప్రాయాలను పంచుకోండి**

లేఖ బృందం పనితీరు చాలా బాగుంది. వారు అద్భుతాలను సృష్టిస్తున్నారు. వారు మంచి నిపుణుల మరియు సంపాదకీయ బృందాన్ని కలిగి ఉన్నారు. వారు మంచి వార్తలను సేకరిస్తున్నారు.

ఈ "లేఖ" ఇంతై, వటుడింతై అన్నట్లు ఎదగాలని మరియు అద్భుతాలను సృష్టించాలని నేను కోరుకుంటున్నాను.

వారి fraternity పేజీ ఇతర రాష్ట్ర యూనిట్ల క్రియాశీలతను చక్కగా కవర్ చేస్తుంది. నేను లేఖ సుదూర తీరాలకు వెళ్లాలని కోరుకుంటున్నాను.

*ఇంటర్వ్యూ: అనంత ప్రసాద్.. శ్రీ వాడాడ ఉమామహేశ్వర రావు గారికి ధన్యవాదముల తో*

# ఆలంబన క్షేత్రం

## మన కోవిడ్ యోధులు

శ్రీమతి డబ్బీరు విశాలాక్షి శివకేశవ పట్నాయక్.

గత పది సంవత్సరాలు గా ఓశాంతి లో సేవలు అందిస్తున్నారు. ఈమెది విశాఖపట్నం లో 104 area. ఈమె ఈ మధ్య covid సమయం లో చాలా మందికి సేవలను అందజేశారు. మానవ సేవయే మాధవ సేవ అనే నమ్మే ఈమె ఆక్సిజన్ సిలిండర్లు గాని, ఆసుపత్రి లో వెంటిలేటర్స్ బెడ్లు ఇలా చాలా వరకు తనకు తోచిన విధంగా గత కొన్ని సంవత్సరాలు గా సేవ చేస్తున్నారు. ఈమె కొడుకు శివ కిషోర్ డబ్బీరు గారు కూడా యువత సేవలో తన వంతుగా సేవను అందిస్తున్నారు

శ్రీమతి వీరుమహంతి సౌజన్య,

ఈమె సమాజ సేవలో చాలా చురుగ్గా ఉంటారు. ఈ మధ్య కోవిడ్ టైమ్ లో చాలా మందికి సేవలను అందించారు. ఆక్సిజన్, ప్లాస్మా, హస్పిటల్ లో తదితర సేవల విషయం లో చాలా మంది రోగులకు ఈవిడ సేవలు అందించారు. ప్రస్తుతం కూడా సేవలను కొనసాగిస్తున్నారు. ఈమె volunteer గా పని చేస్తున్నారు. సేవా కార్యక్రమాలు చాలా సంవత్సరాలుగా చేస్తున్నారు.

ఖరసవలస కార్తిక్ కుమార్. .

ఇతను సేవా తత్పరత గల వ్యక్తి. ఇతనిది విజయనగరం జిల్లా నుంచి సాలూరు మండలం లో చిన్న గ్రామం. తనసేవా కార్యక్రమం లో ముందుండే వ్యక్తి. ఇతను ఈ మధ్య కవిడ్ 19 మరియు శిష్ట కరణ చేయూత అనే రెండు WhatsApp గ్రూప్ లను పెట్టి మన రాష్ట్రం లో మనవాళ్ళే కాకుండా ఇతరులకు కూడా సేవా సహాయార్థం అనేక కార్యక్రమాలు చేశారు. కోవిడ్ తో సతమవుతున్న చాలా కుటుంబాలకు ఇతని ద్వారా సేవలు అందాయి.

పట్నాయికుని మోహన్

విజయనగరం జిల్లా నెల్లిమర్ల గ్రామం కు చెందిన వ్యక్తి పట్నాయికుని మోహన్ గారు. తన గురించి తను చెప్పుకోవడం ఇతనికి ఇష్టం ఉండదు. ఇతను Covid సమయం లో ఒక WhatsApp గ్రూప్ ను ఏర్పాటు చేసి పెద్దలు, పిన్నలు లో సేవ గుణం కలవారిని గ్రూప్ లో ఉంచుతూ వాళ్ల సేవలు ఒకరితో ఒకరు అందికునేల చేశారు. పెద్దల దగ్గర వినయంగా చిన్న వాళ్ళతో స్నేహంగా మెలిగే స్నేహశీలి.

కస్పా సాయి రామ్ పట్నాయక్

ఇతను శ్రీకాకుళం జిల్లా గార మండలం శ్రీకూర్మం నివాసి. సత్య సాయి బాబా గారి భక్తులు. ఇతను తన మండల కేంద్రంగా అనేక చిన్న పెద్ద సేవా కేంద్రాలలో పాల్గొనే వ్యక్తి. ఈ మధ్య కోవిడ్ సమయం లో covid తో బాధపడుతున్న కుటుంబాలకు సత్య సాయి సేవా సమితి లో సభ్యుని గా ఉంటూ అన్న వితరణ కార్యక్రమం లో భాగంగా గడపగడపకు సేవలను అందించారు. రక్త దాన కార్యక్రమం లో భాగంగా చాలా మందికి రక్తం అందించారు. అదే ఒక్కటే కాకుండా ఆక్సిజన్ సిలిండర్ లు తన స్నేహితులతోకలిసి జిల్లాలో ఫ్రీ గా అడిగిన వారికి అందజేశారు. సిలిండర్ ల విషయం లో దళారుల మోసాలకు గురి అయిన తను చేసిన సేవలను వదులుకోలేదు.

నాగేంద్ర బాబు(నాని) డొంకాడ

ఇతను గుంటూరు జిల్లా తెనాలి నివాసి. . ఇతను విశాఖపట్నం లో ఉన్న అక్కిరెడ్డిపాలెం లో ఉంటున్నారు. ఎవరికి అయిన ఏ విధంగా అయిన రక్త సహాయం అడిగితే తన వంతు కృషి గా వీలైనంత వరకు సహాయం చేసే పెద్ద మనిషి. చాలా మందికి సేవలు అందించిన స్ఫూర్తి ప్రదాత. ముక్కుసూటి మనిషి. ఈ మధ్య చాలా మందికి తన వంతుగా సేవలు అందించారు నాని గారు. రక్తం కావాలి అంటే సన్నిహితులకు ఇతని పేరే గుర్తుకు వస్తుంది. సేవ అంటే ఎంత రాత్రి అయిన పలికే అతి తక్కువ మంది లో ఇతను ఒక్కరు.

నౌపాడ భరత్ వికాస్

ఇతనిది స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి . . వికాస్ గారు ఇప్పటికీ తను రక్తం దానం చెయ్యడమే కాకుండా చాలా మందికి రక్త దాన సామాజిక విషయాలలో ముందు ఉండే వ్యక్తి ఈయన. . ఈ రక్తదాన విషయం లోనే కాకుండా ఇంకా చాలా సామాజిక

















విషయాలలో ముందుండే వ్యక్తి. covid సమయం లో తన పరిధి మేరకు సామాజిక విషయాలలో సహాయం చేశారు.

మహావీర్ భరత్ కుమార్ అలెనా

ఇతను శ్రీకాకుళం జిల్లా ఉద్దానం బాధితులకు ఏర్పడిన గ్రూప్ లో మెంబర్. ఇతను పాలకొండ గ్రామానికి చెందిన వ్యక్తి. మహాత్మా గాంధీ క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ లో చికిత్స పొందుతున్న ఒక మాతృమూర్తి కి B+ve SDP అవసరమయినది. అవసరం తెలిసుకున్న భరత్ గారు life share blood bank చేరుకుని ఆవిడకు అవసరమైన SDP ని దానం చేశారు. ఇతను covid టైమ్ లో ఒక వారియర్ లా పనిచేశారు కూడా. . . . .

మానపురం తిలక్ పట్నాయక్

ఈయన ఎంరిచ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు. పేదలకు నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు గత నెల రోజులుగా.

నీలిమా తమిసిరి

ేము సైతం (నేను కూడా) సిఎం రిలీఫ్ ఫండ్‌కు కొంత డబ్బు ఇవ్వడానికి, ఆమె వద్ద ఉన్న జేబు డబ్బుతో, మిస్టర్ ప్రతాప్ రాజ్ తమీర్సి, హైదరాబాద్ కుమార్తె నీలిమా కొన్ని హస్తకళలను తయారు చేశారు. మొత్తం 25 కిట్లు వేర్వేరు మోడళ్లలో చేశాయి. కేటీఆర్‌ను కూడా కలవాలని ఆమె యోచిస్తోంది.

. బలివాడ తిరుమల రావు

14-6-2021న శ్రీకాకుళం పట్టణంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన సందర్భంగా ఈయనని సత్కరించారు.

వాండ్రంగి వెంకటేష్

గరివిడిలోని విజయనగర జిల్లా నివాసి. వారి కమ్యూనిటీ పరిమితిలో ఉన్న పేద ప్రజలకు సంఘం సభ్యుల సహాయంతో రోజువారీ అవసర వస్తువులు పంపిణీ చేయబడ్డాయి. వారి సమాజ పరిధిలో సుమారు 100 మందికి ఆహారం పంపిణీ చేయబడింది. తన సేవలను గరివిడి కమ్యూనిటీ అసోసియేషన్‌కు అంకితం చేశారు.

బలివాడ సాయి సుభాష్ పట్నాయక్.

*కరోనా సమయం లో ప్రభుత్వ ఆసుపత్రిలలో వసతులు కరువైనవే. . . పరిమిళించిన మానవత్వం. . .

విశాఖపట్నం జిల్లా యలమంచిలి లో 108వాహనం లో పారామెడికల్ విభాగం లో పనిచేస్తున్న బలివాడ సాయి సుభాష్ పట్నాయక్... తన విధిలో భాగంగా 108 కాల్ సెంటర్ నుండి 108 వాహనం వాళ్ళకి కాల్ వచ్చింది. నిండు గర్భిణీ ప్రసవ వేదనతో బాధపడుతుంది అని ఫోన్ వచ్చింది. . . ఇక్కడ గర్భిణికి కోవిడ్ పోజిటివ్ కూడా ఉంది. . కావున దగ్గరలో ఉన్న PHC, CHC లలో గర్భిణలకి కరోనా వస్తే డెలివెరి చేయటానికి వసతులు లేక విశాఖపట్నం లో ఉన్న KGH కి పంపిస్తారు. దానిలో భాగంగా ఈ కేసు ని కూడా KGH కి పంపించారు. . అచ్యుతాపురం విశాఖపట్నం మార్గమధ్యం లో గర్భిణికి డెలివరీ అయింది. . . ఆ సమయం లో మనకుటుంబం లో ఒకరైన మెడికల్ టెక్నీషన్ బలివాడ సాయి సుభాష్ తన కో పైలట్ తో కలిసి ఎంతో చాకచక్యంగా డేలివిరి చేసారు. ిం

డాక్టరు వాడాడ గణేశ్వరరావు

ిలూరుకి చెందిన డాక్టరు వాడాడ గణేశ్వరరావుగారు కరోనాపేషెంట్లకు కావలసిన ఆక్సిజన్ ను ఇతర సేవాకార్యకర్తలసహాయంతో అందజేసి స్థానిక CI సత్కరిన్నారు.

పక్కి ఉమామహేశ్వరరావు

భీమిలీ మండలం తగరపువలస వాస్తవ్యులు పక్కి ఉమా మహేశ్వరరావు తన స్వంత ఖర్చులతో తగరపువలస నుండి విజయనగరం వరకు మార్గం మధ్యలో రహదారుల ప్రక్కన జీవనం సాగించేవారికి ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లడుతూ కరోనా మహమ్మారి ప్రపంచమంతా జన జీవన స్థితి గతులను మార్చివేసింది.

సేకరన—సంతోషకుమార్ బెహరా.

*ప్రచురణ- జె. వి. చంద్రబాబు.*

# ఆలంబన క్షేత్రం

## వర్ధంతి సందర్భంగా సామాజిక సేవ

ి శే. శ్రీబలివాడ రామారావు పట్నాయక్ గారి 12 వ వర్ధంతి 15/06/2021సందర్భంగా విజయవాడలోని పట్నాయక్ టవర్స్ నందు. . . వారి కుమారుడు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారి ఆధ్వర్యంలో 200 మందికి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా గౌతమ్ స్కూల్ అధినేత, లైన్స్ క్లబ్ నాయకులు శ్రీ ఎం సూర్యరావు గారు కీ. శే రామారావు పట్నాయక్ మరియు కీ. శే సుశీల దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణాజిల్లా శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షులు సర్వశ్రీ గుమ్మా ఉమా శంకర్ పట్నాయక్, సంపర సాయికుమార్, కిరణ్ కుమార్ పట్నాయక్, ఎ. సత్యనారాయణగార్లు పేదలకు ఫుడ్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యరావుగారు మాట్లాడుతూ కీ. శే బలివాడ రామారావు పట్నాయక్ గారి పేరు మీద కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు యూనిఫామ్సఅ నేక రకాల సేవా కార్యక్రమాలు ట్రైసైకిల్స్, కంటి ఆపరేషన్ లు. చేసినటువంటి బలివాడ రామారావు పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్ కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియ చేశారు.

*- జె వి సి బాబు*






## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి.

SOLEN PHARMACEUTICALS Enriching lives......

సంప్రదించండి : 8074800939




## శిష్టకరణం విద్యార్థుల కోసం
## ఉపకార వేతనాలు



శ్రీ కరకవలస సీతారామ మూర్తి పట్నాయక్
& శ్రీమతి కరకవలస నవనీతం స్కాలర్‌షిప్

శ్రీ వురిటి వెంకట రమణ
& శ్రీమతి వురిటి గిరిజ స్కాలర్‌షిప్

- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

దయచేసి దీని గురుంచి అందరకి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

## సహాయం కోరుతున్న శ్రీమతి భోగిల శ్రీదేవి

గత నెలలో ఆమె భర్త భోగిలా జగన్నాథ్ పట్నాయక్ ఆకస్మిక మరణం కారణంగా, మా శ్రేయోభిలాషుల నుండి సహాయం కోరుచున్నారు అది కూడా కాలక్రమేణా బాగా బయటకు రాలేదు. వారి పిల్లలను పెంచడానికి మరియు నా కుటుంబాన్ని మరింత జాగ్రత్తగా చూసుకోవడానికి ఒక చిన్న కిరాణా దుకాణాన్ని జీవనోపాధిగా ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నారు.. పుట్టుకతోనే సెరెబ్రల్ పాల్సీతో బాధపడుతున్న పెద్ద కుమార్తెకు వైద్య ఖర్చులను కూడా తాను అందించాల్సిన అవసరం ఉంది.

దయచేసి కొద్ది మొత్తాన్ని విరాళంగా ఇవ్వడం ద్వారా వారి కుటుంబానికి సహాయం చేయండి మరియు ఇది ఎల్లప్పుడూ ప్రాథమిక అవసరాలతో జీవించడానికి వారికి సహాయపడుతుంది.

భోగిల (సదాశివుని) శ్రీదేవి +91 96183 52643,గరివిడి

బ్యాంక్ వివరములు:
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గారివిడి
ఎ / సి: 4051337231
IFSC కోడ్: CBIN0284185
పేరు: సదాశివుని శ్రీదేవి.

*సేకరణ –జె వి సి బాబు*

# సౌభ్రాతృత్వ పుట —ఒడిశా

## వివాహ్ పరిచయ పత్రిక

శివ పార్వతి వివాహ వార్షికోత్సవము శీతలషష్టి అని పిలువబడే వారి వివాహం రోజున శ్రీ గణేష్, శివుడు మరియు పార్వతీ దేవికి ప్రార్థనల తరువాత శిష్టకరన్ అసోసియేషన్ భువనేశ్వర్ ఒడిశా ఇసి సభ్యులు విడుదల చేసిన వివాహ్ పరిచయ పత్రిక పిడిఎఫ్.




## రోజొ సంక్రాంతి పండగ

అందరికీ రాజా సంక్రాంతి శుభాకాంక్షలు. రాజా సంక్రాంతి 15-6-2021 నుండి 18-6-2021 వరకు మూడు రోజులు ఒడిశాలో జరుపుకున్నారు. జానపద పాటలు పాడుతున్నప్పుడు బాలికలు ings యల మీద ఆడుతారు. పహిలి రాజా పండుగ మొదటి రోజు, రాజా సంక్రాంతి రెండవ రోజు, మూడవ రోజును బాసి రాజా (గత రాజా) అంటారు. రాజా సంక్రాంతిని మిథున సంక్రాంతి అని కూడా పిలుస్తారు, ఈ పేరుకు సరైన రాజు అని అర్థం. మహిళలకు ఇంటి నుండి విరామం. పెళ్లికాని అమ్మాయిలు కొత్త ఫ్యాషన్ లేదా సాంప్రదాయ చీర మరియు అలతాను పాదాలలో ప్రయత్నిస్తారు. రాజా ఒడిశాలో ముఖ్యమైన పండుగలలో ఒకటి. ఈ రోజున, పెళ్లికాని అమ్మాయిలు కొత్త దుస్తులు ధరిస్తారు, కార్డులు ఆడుతారు మరియు ఉల్లాసంగా ఉంటారు. స్త్రీత్వాన్ని జరుపుకునే మూడు రోజుల పాటు జరిగే పండుగ ఇది




## కోవిడ్-19 నామినేషన్లకు ఆహ్వానం

ఆల్ ఓవర్ ఇండియా మరియు విదేశాలలో ఉన్న సిస్టకరన్ బంధువులందరికీ.

లేఖ సంఖ్య COVID 01/21 తేదీ: 3 "జూన్ 2021

ప్రియమైన బంధువులు,

ఉప: COVID 19 వ్యతిరేకంగా పోరాడడంలో మా సంఘ సభ్యుల స్వచ్ఛంద సేవలు

బంధువుల స్వచ్ఛంద సేవలను గుర్తించే లక్ష్యంతో, భువనేశ్వర్ మన బంధువుల నుండి నామినేషన్లను ఆహ్వానిస్తున్నారు, వారు COVID 19 కు వ్యతిరేకంగా పోరాడటానికి మరియు ఒత్తిడికి మద్దతుగా తమ స్వచ్ఛంద సేవలను అందించడానికి.

2021 ఆగస్టు 2 న లేదా అంతకు ముందే నామినేషన్లు మాకు చేరాలి [సోమవారం] 2021 శ్రీ జె.సి.పట్నాయక్, సిస్టాకరన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, భువనేశ్వర్, ఒడిశా, సి / ప్లాట్ నెం: 32/15, రోడ్ నెం: 8, జగన్నాథ్ నగర్, రసూల్‌గడ్, భువనేశ్వర్ 751025. స్వీకరించిన నామినేషన్లన్నీ మూల్యాంకనాల కోసం ప్రత్యేక కమిటీకి సమర్పించబడతాయి. ఎంపికైన నామినేషన్లను 2021 ఆగస్టు 15 న కమిటీ ఛైర్మన్ ప్రకటిస్తారు. కమిటీ నిర్ణయం తుది

లేఖ బృందం మా సిఫారసులతో ఏకీభవించినట్లయితే సంబంధిత బంధువు / బంధువుల సేవలను ప్రచురించడానికి మేము ప్రయత్నిస్తాము మరియు బంధువు / బంధువులను ఒడిశాలోని భువనేశ్వర్, సిస్టకరన్ అసోసియేషన్ నుండి సైటేషన్ / సర్టిఫికెట్‌తో అంగీకరిస్తాము.

దయచేసి మీ ఉపయోగం కోసం జతచేయబడిన నామినేషన్ ఫారమ్‌ను చూడండి.

మీకు శుభాకాంక్షలు

మీ హృదయపూర్వక సిస్టకరన్ అసోసియేషన్, భువనేశ్వర్

*గమనిక: నామినేషన్ ఫారం కొరకు శ్రీ జెసి పట్నాయక్ [8917467995]తో దయచేసి సంప్రదించండి.*

## ఉగాది డాన్స్ & సింగింగ్ విజేతలు - సీనియర్ గ్రూప్



## సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ



# కోవిడ్-19 హెల్ప్ లైన్ ద్వారా వ్యాక్సినేషన్ లు



శిష్టకరణ ఆరోగ్య పరిరక్షణ కమిటీ నిర్వహించిన Sista Karnams Covid 19- Help Line, కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారి నాయకత్వంలో జూన్ నెలలో పురజనులకు కరోనా వాక్సిన్ ఇప్పించే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టడం జరిగింది.

SWA Covid సైనికుడు ప్రతాప్ రాజ్, కోవిడ్ 19 హెల్ప్ లైన్ తరుపున మన శిష్ట కరణ కులబంధువులకు, ఇతర సామాజిక వర్గాలకి కనీసం 100 మందికి కోవిషిల్డ్, కోవాక్సిన్ ఇపించటం జరిగిందని ప్రకటించారు.

శ్రీ ప్రతాప్ రాజ్ తదితరులు రామచంద్రాపురం, బిహెఈఎల్, మియాపూర్, కూకట్పల్లి, హైటెక్ సిటీ వంటి పలు ప్రాంతాలలో ఈ సేవలను అందించగా, శ్రీ పక్కి ఢిల్లీ శంకర్ పట్నాయక్ SWA కోవిడ్ హెల్ప్లైన్ మెంబర్ గా ఉప్పల్, రామంతపూర్ ప్రాంతంలో సేవలను అందించారు. కమ్యూనిటీ సభ్యులకు టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేశారు.





వాణిజ్య ప్రకటనలు








GYANANJAN
(A Registered Educational Trust)
CONTACT : +91-7077418376
+91-7381009648
AN INSTITUTE FOR ASPIRING CIVIL SERVICE
A HIGHLY PROFESSIONAL COACHING CENTER FOR • IAS • IPS • ALLIED SERVICE • ODISHA ADMINISTRATIVE SERVICE • UGC NET • LAW OFFICER AT INSURANCE • BANK • CORPORATE • DEFENCE • PF • ED • PP • APP • JUDICIAL SERVICE (SUBORDINATE AND HIGHER) OF ODISHA / UP / BIHAR / CG / JHARKHAND / WB / ANDHRA PRADESH *
PLOT NO.: 12, SAHID NAGAR, BHUBANESWAR-751007, E-mail : patnaik.rowmeet@gmail.com **
* CLAT, RRB, SSC, Banking-PO . Both Online and Offline Coaching Facility Available.
** Website: www.gyananjan.in
Director:- Er. Rowmeet Patnaik



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానిక ఎన్నికలలో గెలుపొందిన శిష్టకరణ నాయకులు

1) శ్రీ పోలుమహంతి ప్రభాకర్ పట్నాయక్, ఉపసర్పంచ్ మదనాపురం

2) శ్రీ బెహరా రామలింగేశ్వరరావు. . సర్పంచ్ ఇప్పలవలస

3) శ్రీమతి బెహరా స్రవంతి వార్డుమెంబరు బిల్లలవలస

4) శ్రీ బలివాడ ఉమాశంకర్ వార్డుమెంబరు దువ్వాం

5) శ్రీమతి బండారులంక వెంకటలక్ష్మి వార్డుమెంబరు తుమ్మలపాలెం

6) శ్రీమతి బలివాడ నిర్మల వార్డుమెంబరు తండ్యాం

7) శ్రీ డబ్బీరు కిరణ్ చంద్ సర్పంచ్ పారసెల్లి

8) శ్రీ బలివాడ లక్ష్మీనారాయణ, సర్పంచి బలివాడ

9) శ్రీమతి పెదపెంకి ప్రసన్న వార్డుమెంబరు పురిటిపెంట

10) శ్రీమతి బగ్గాం చిట్టితల్లి వార్డుమెంబరు కైలాం

11) శ్రీమతి బెలగాం కరుణ వార్డుకౌన్సిలరు పార్వతీపురం

12) శ్రీ భాసూరు కాంతారావు వార్డుకౌన్సిలరు పాలకొండ

13) శ్రీమతి బెహరా బివియస్ యస్ దేవి (స్వాతి) వైఫాఫ్ శ్రీ బెహరా భాస్కరరావు జివియమ్ సి 92వార్డుకార్పొరేటర్

14) శ్రీమతి కుంచె జ్యోత్స్న జివియమ్ సి 91 వార్డుకౌన్సిలరు

15) శ్రీ బెహరా భాస్కరరావు జివియమ్ సి కోఆప్టెడ్ మెంబరు

16) శ్రీ కొండదాడి విజయకుమార్ కోఆప్టెడ్ సభ్యులు పాలకొండ

## సామాజిక భవనానికి కిరణ్ బాబు విరాళం

కిరణ్ బాబుకి ధన్యవా దములు.

శ్రీకాకుళం పట్టణం, కుమ్మరి వీధి వెనుక చాయ నగర్, మహాలక్ష్మి నాగర కాలనీ లో మన శిష్టకరణముల సామాజిక భవన నిర్మాణము జరుగుతుందని మనందరికీ తెలుసు.

మన భవనం పూర్తి స్థాయి నిర్మాణం నకు టైల్స్, ఎలక్ట్రికల్ సామానులు, ప్లంబింగ్ సామానులు అవసరమైవున్నవి. ఈ విషయం మన ఉరిటీ కిరణ్ బాబు, SBI వారి దృష్టికి తీసుకెళ్లాడమైనది. వెంటనే వారి కుటుంబ సభ్యులతో చర్చించి, వారు, వారి చిన్నాన్న గారు గౌ. గణపతిరావు గారు, వారి సోదరులు, మన సామాజిక భవనంను సందర్శించి భవనం నకు అగు టైల్స్ మొత్తం ఫిక్స్ చేయుటకు దయతో అంగీకరించిరి. మొత్తం టైల్స్, ఫిక్సింగ్ తో, సుమారు రూ.2,40,000/లు అగును. ఆ మొత్తంలో తేదీ 15.6.2021 న కిరణ్ బాబు గారు రూ.50,000/- మొదటి విడతగా మన పట్టణ సంఘ ఖాతాకు బదిలీ చేసినందుకు వారి దాతృత్వంనకు రాష్ట్ర, జిల్లా, పట్టణ సంఘ ప్రముఖులు, సభ్యులతో సహా ప్రశంసలందిస్తూ, ధన్యవాదములు తెలియజేస్తున్నము. మిగిలిన మొత్తం త్వరలో సంఘ ఖాతాకు బదిలీ చేయుదురని కిరణ్ బాబు గారు తెలియజేసారు. మొత్తం చేరిన వెంటనే త్వరలో టైల్స్ ఫిక్సింగ్ పని ప్రారంభిస్తామని తెలియజేయుటకు సంతోసిస్తున్నాము.

*- శిష్టకరణ సంఘం, శ్రీకాకుళం.*

## శిష్టకరణ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సాయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారి చేతులమీదుగా ఆదివారం 20-6-2021 నాడు ఎన్జీవో హోమ్ ఆవరణలో శ్రీకాకుళం శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో దాతల సాయంతో 32 మంది ప్రైవేట్ పాఠశాలల శిష్టకరణ ఉపాధ్యాయులకు దాదాపు రూ. లక్ష రూపాయల విలువ గల నిత్యావసర సరుకులు, నగదు వితరణ చేయడం జరిగినది. ఒక్కో ప్రైవేట్ ఉపాధ్యాయునికి 25 కేజీల బియ్యం బస్తా, రూ. వెయ్యి విలువైన నిత్యావసర సరుకులు, రూ. వెయ్యి చొప్పున నగదు 32 మందికి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన రాష్ట్ర స్థాయిలో శిష్టకరణ సంఘం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు బలివాడ మల్లేశ్వర రావు, డబ్బీరు శ్రీనివాసరావు(వాసు) మాట్లాడుతూ ఆపదలో ఉన్న వాళ్లకు చేయూతను అందించిన ప్రతీ దాత అభినందనీయులన్నారు. సంఘాన్నీ ఐకమత్యంగా ఉంచడం లోనూ, బలోపేతం కావడంలోనూ యువ ఉపాధ్యాయులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. కోవిడ్ కారణంగా ఇబ్బందులను ఎదుర్కొన్నవారికి సహాయం అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ది ఫ్రెండ్స్ ఆఫ్ ది ఎర్త్ వాలంటరీ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ బి. శ్రీనివాస్ పట్నాయక్ హామీ వ్యక్తం చేశారు. పంపిణీ అనంతరం దాతల్లో కొందరిని సంఘ నాయకులు సత్కరించారు. సంఘపట్టణ అధ్యక్షులు బెహరా రామచంద్రరావు సభాధ్యక్షతన ఈసేవాకార్యక్రమంలో జిల్లా సంఘంకోశాధికారి ఉరిటికిరన్ బాబు, పట్టణసంఘం ఉపాధ్యక్షులు పెదపెంకి శ్రీరామ్ కుమార్, సహాయకార్యదర్శి డబ్బీరు వెంకటరావు, సాలిహుండం రవికుమార్, పి. రవీంద్రకుమార్, ఎన్సీఎస్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు




## మేయర్ కి సన్మానం

విశాఖ ఉక్కు పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ గారు విశాఖపట్నం మేయర్ గారిని సన్మానించారు.




## మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ప్రారంభం

విశాఖపట్నం జిల్లా లోని అనకాపల్లి టౌన్ లో డాక్టర్ పట్నాయకుని వెంకటేష్,బి డి యస్ గారు వారి స్వంత నూతన మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం.



## సౌభ్రాతృత్వ పుట —యువ సేన

### యువసేన కొత్త రూపీకరణ

శిష్టకరణం యువసేన వారి కార్యకలాపాలు కొనసాగించుటకు ఒక రిజిస్ట్రేషన్ సంస్థ స్థాపించాలని నిర్ణయించుకున్నారు. అందు నిమిత్తం కరణం శిష్టకరణం యువసేన అను నామకరణం చేసి కరణం, శిష్ట కరణం రెండింటినీ ఒకే గొడుగులోకి తీసుకురావడానికి శ్రీకారం చుట్టారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన జట్టుతో చర్య తీసుకోవడానికి గౌరవ అధ్యక్షులుగా శ్రీ.బలివాడ హరిబాబు గారు మరియు శ్రీ సన్ మూర్తి గారు సలహా కమిటీ అధ్యక్షులు గా మరియు ఈ సంఘానికి ముఖ్య సలహాదారుగా శ్రీ మన్యం బాబురావు గారిని ఎన్నుకున్నారు. ఈ ఎన్నుకోబడిన సభ్యుల మార్గదర్శకత్వంలో భవిష్యత్ సంస్థను ప్రకటిస్తామని తెలిపారు.

అందరికీ అభినందనలు.





### అవిలాల శ్రీధర్ ధర్మకార్యాలు

అవిలాల శ్రీధర్ ఇప్పటివరకు ఈ జూన్ నెలలో 2021 వ సంవత్సరం పదిసార్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అవిలాల గ్రామంలో వెలసి వున్న శ్రీ పిళ్ళారేశ్వర స్వామి ఆలయంలో ఆహారం దాతల సహకారంతో తయారుచేసి తిరుపతి రుయా హాస్పిటల్ ఆవరణంలో కరోనా వచ్చిన వారికి మరియు వారి అటెండర్స్ 500 నుండి 800 మందికి ఆహారం వితరణ చేశారు. వీధి శునకములకు కూడా ఆహారం అందజేశారు. ఇలా ఈ సేవా కార్యక్రమాలు మునుముందు దాతల సహకారంతో కొనసాగిస్తానని అవిలాల శ్రీధర్ అన్నారు.



## సౌభ్రాతృత్వ పుట —శిష్టకరణం యువత

### శిష్టకరణం యువత - ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని శిష్టకరణం సంఘాలను కలవడం : రాష్ట్రస్థాయిలో శిష్టకరణం సంఘ నాయకులు మరియు అందులో ఉన్న సభ్యుల వివరాలను, చిరునామాను తెలుసుకొని శ్రీకాకుళం నుండి రాజమండ్రి వరకు ఉన్న సంఘ పెద్దలను కలవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారి షష్టి పూర్తి మహోత్సం మరియు పదవీ విరమణ కార్యక్రమం పురస్కరించుకొని శ్రీకాకుళం సనైరజ్ హోటల్ లో నిర్వహించిన భారీ కార్యక్రమానికి శిష్టకరణం యువత ప్రతినిధిగా మానాపురం సురేష్ కుమార్ అనే నేను వెళ్ళి ఆ కార్యక్రమంలో అతిరథమహారథులను కలుసుకో గలిగాను శ్రీ యుతులు డబ్బీరు వాసు గారు, శ్రీ రఘుపాత్రుని శర్మ గారు, శ్రీ బలివాడ మల్లేశ్వరరావు గారు , శ్రీ బలివాడ సత్యారావు గారు , శ్రీ బగ్గాం సుధాకర్ గారు మొదలైన రాష్ట్ర స్థాయి నాయకులను కలుసుకున్నాను. ఇందులో భాగంగా విజయనగరం వెళ్ళి ఎం. పి. గౌరీశ్వర రావు గారిని , శ్రీ మురళి భగవాన్ గారు మొదలైన వారిని కలవడం జరిగింది. రాజాం సంఘం ముఖ్య సభ్యులైన ఏపీ శ్రీను గారి ఆహ్వానం మేరకు నేను, వీరబాబు గారు రాజాం వెళ్ళి అక్కడ సంఘ సర్వసభ్య సమావేశంలో పాల్గొని శ్రీ పక్కి దాసుగారు, శ్రీ ఉరిటి శశి కుమార్ మొదలైన పెద్దలను కలవడం జరిగింది. ఆ సమావేశంలో మన కుల జనగణన గురించి మా ఆలోచనలను చెప్పుకోవడానికి రాజాం సంఘం వారు మాకు అనుమతి ఇచ్చారు . మా అభిప్రాయాలకు గౌరవం ఇచ్చారు. అదే వేదిక మీద శశి కుమార్ గారు రాజాం శిష్ట కరణం సంఘం కార్యాలయానికి కంప్యూటర్ ని అరేంజ్ చేసి, అందులో రాజాం మండలంలో ఉన్న శిష్ట కరణాల కుటుంబ వివరాలను పొందుపరుస్తామని మాటిచ్చారు. ఆ తర్వాత జరిగిన రాజాం సంఘ ఎన్నికలలో శ్రీ ఉరిటి శశి కుమార్ గారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు, ఆయనకు మా అభినందనలు తెలిపాము. అక్కడ నుండి గాజువాక శిష్ట కరణం వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గౌరవనీయులు కరకవలస గౌరీ ప్రసాద్ గారు ఆహ్వానం మేరకు గాజువాక సంఘం సర్వసభ్య సమావేశానికి హాజర్నై జన గణన గురించి, యువత లక్ష్యాల గురించి ప్రసంగించాను. ఆ తర్వాత కాకినాడ వెళ్ళి నేను, వీరబాబు గారు డి.వి. సురేష్ మొదలైనవారు అక్కడ సంఘ పెద్దలు మన శిష్ట కరణం కార్పొరేషన్ డైరక్టర్ గా నియమితులైన శ్రీ దండు మహంతి లక్ష్మణ రావు గారిని కలిని వారితో మా ఆలోచనలు పంచుకున్నాము. తర్వాత రాజమండ్రి వెళ్ళి శ్రీ రఘుపాత్రుని సాయి బాబా గారు ఇచ్చిన అతిధ్యం స్వీకరించి, ఎంతో ఆత్మీయంగా సాయి బాబా గారు వారి సతీమణి మాకు ఇచ్చిన అతిధ్యానికి వారికి ఎప్పటికి రుణపడి ఉంటాము. ఆ రోజు సాయంత్రం రాజమండ్రి శిష్టకరణం సంఘం కార్యవర్గ సమావేశం లో మమ్మల్ని గౌరవ సాయి బాబా గారు అక్కడ సభ్యులకి పరిచయం చేశారు. కుల జనగణన కోసం మరియు యువత నిర్దేశించుకున్న లక్ష్యాల కోసం మా భావాలను వారితో పంచుకున్నాము. రాజమండ్రి సభ్యులు వారి సంఘం లోని సభ్యుల ప్రతి ఒక్కరి కుటుంబ వివరాలను ఒక పుస్తక రూపంలో అచ్చు వేయించి మాకు ఆదర్శంగా నిలిచారు. రాజమండ్రి శిష్టకరణం సంఘానికి ముఖ్యంగా శీ రఘుపాత్రుని సాయి బాబ్బాగ్రారికి మా కృతజ్ఞతలు తెలియజేశాము.

*- మానపురం సురేష్*



# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు

## ప్రతిరోజు రోజువారీ కార్యక్రమాల సమయసారణి

గ్రూప్లో ప్రతిరోజు జరిగే కార్యకలాపాలు ఈక్రింది విధంగా ఉంటాయి ప్రతిఒక్కరూ తూ. చ తప్పకుండా పాటిస్తూ సహకరించగలరు అని అడ్మిన్ బృందం కోరారు

1. సోమవారం - గ్రూప్ లాక్
2. మంగళవారం - కవితలుమనం వ్రాసినవి మాత్రమే
3. బుధవారం - చిత్రకవితలు
4. గురువారం - దత్తపది లేదా న్యస్తా క్షరి
5. శుక్రవారం - పాటలు మాత్రమే.
6. శనివారం - ఎవరికి నచ్చినవి వారు పోస్ట్ చేయవచ్చు
7. ఆదివారం - అడ్మిన్స్ ఛాయిస్ ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహణ లేదా అడ్మిన్స్ చెప్పినవి పోస్ట్ చేయాల్సి ఉంటుంది
8. ప్రతిరోజు మంచిమాటలేదా సుభాషితములు ఎవరు పోస్ట్ చేసిన మొదటి 5గురు సభ్యుల వరకు పరిమితం.

జూన్ కార్యక్రమం లు - పద్యమంజరి, దత్తపదకవిత,. న్యస్తాక్షరి, పాటలపల్లకి Dr. డబ్బిరు గోవిందరావు గారి నిర్వహణ లో జరిగాయి.

శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు విజయవతముగా 400 రోజుల్లో 400 ప్రభకిరణాలు పూర్తిచేశారు.

కాలపట్టిక 22/06/21 నుండి ఈ విధముగా కార్యక్రమాలు సాగాయి.





మంగళవారం 22/6/2021 కవితలు. 39 మంది. నిర్వహణ శ్రీ కుప్పిలి భీమేశ్వరరావుగారు

బుధవారం 23/6/2021 చిత్రకవితలు - ఏరువాక పౌర్ణమి సందర్భముగా. 38 మంది. నిర్వహణ శ్రీ కరకవలసగౌరిప్రసాద్

లక్ష్మివారం 24/6/2021 దత్తపది కవితలు. 52 మంది. నిర్వహణ శ్రీ కరకవలసగౌరిప్రసాద్

శుక్రవారం 25/6/2021 పాటలపల్లకి. 33 మంది. నిర్వహణ శ్రీ సదాశివునిలక్ష్మణరావు

శనివారం 26/6/2021 ఐచ్ఛికం. మొబైల్ ఫోనులేని రోజుల్లో. 31 మంది. 350 పైగా తీపి జ్ఞాపకాలు ను నెమరు వేసుకున్నారు. నిర్వహణ శ్రీ సదాశివునిలక్ష్మణరావు

ఆదివారం 27/6/2021 పర్యావరణం - పచ్చదనం. 41 మంది కవులు. నిర్వహణ రి బలివాడ హరిబాబు

28/06/2021 - 35కవులు - శ్రీకుప్పిలిభీమేశ్వర్ రావు.

30/06/2021 - భారతీయ సైన్యంలో ఒక వైద్యురాలు మరియు సైనికురాలు పై 42 కవితలు—నిర్వహణ—శ్రీ కరకవలస గౌరిప్రసాద్.


శ్రీ డబ్బిరు గోవిందరావు,


శ్రీ బలివాడ సత్యారావు,


శ్రీ కరకవలస గౌరి ప్రసాద్,


శ్రీ సదాశివుని లక్ష్మణారావు,


శ్రీ శేఖర్ మంత్రి ప్రభాకర్,


శ్రీ కుప్పిలి భీమేశ్వర రావు,


శ్రీ బలివాడ హరిబాబు

## కవులు గేయరచయితల సమాచారం కోసం

తెలుగు సినిమా లోని సారంగధర పాట చాలా హిట్టయింది. అలాగే ఫిదాలోని పాట. వీటన్నిటికి మూలం మన నపద గేయాలు. దేశి సాహిత్యం లో జానపద గేయాలు, పల్లెపదాలు, తప్పెడగుళ్ళు పాటలు ఎన్నో ఉన్నాయి. అటువంటి సాహిత్యాన్నంతా మీరు ఈ క్రింది చక్కటి లింకులో చూడగలరు. మీకు నచ్చిన జానపదాలను పరిశీలించి ఆ బాణీలో మీరూ సినిమా పాటలు రాయండి. మన శిష్టకరణ సినీదర్శకులు. సంగీతదర్శకుల దృష్టికి తీసుకువెళ్ళండి. సినిమా రంగంలో మీరు మంచిపేరు సాధించండి. ఆల్ ద బెస్ట్. ఆ లింకు దిగువనిచ్చాను... https://andhrabharati.com/mATa/mAmATa.html

*సదాశివుని లక్ష్మణరావు.*

## నవ్వుల గ్రూప్ వార్తలు

పక..పకలు..నవ్వులే...నవ్వుల గ్రూప్ రెండవ నెల ముగించుకుని 100 వరకు సభ్యుల తో...చక్కటి హాస్య వ్యంగోక్తులతో సాగిపోతుంది.

కొన్ని హిందీ సంభాషణలు వచ్చిన..హావభావాలు తో అర్థం చేసుకోగలిగాము.నిర్వాహకులు శ్రీ గౌరైప్రసాద్ కరకవలస గారు..ముందు..ముందు కొన్ని హాస్య కార్యాక్రమలు నిర్వహిస్తామని,నవ్వే అన్నిటికి వెలకట్టలేని మందు అని తెలిపారు.




## పద్యమంజరి

కలం స్నేహితుల కళావేదిక ఆధ్వర్యంలో జరిగన పద్యమంజరి కార్యక్రమంలో 52మంది బాలలు యువతీయువకులు పెద్దలు వృద్ధులు పాల్గొని 118 పద్యాలు ఆలపించారు. కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా శ్రీమతి జ్యోతికుమారి ప్రిన్సిపల్ డైట్ భీమిలి పాల్గొని తెలుగ భాష వికా సం పద్యాలు స్వీయరచన చేస్తూ పాడుతూ ఆనందపరిచిన నభ్యులకు కార్యక్రమం నిర్వహించిన కళా స్నేహితుల కళావేదిక అడ్మిన్‌లకు అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో 3నంల బాలల నుంచి 90 సంవత్స రాల వృద్ధురాలు వరుకు పాల్గొన్నారు.



శ్రీమతి వాండ్రంగి దమయంతి.

శ్రీమతి వాండ్రంగి దమయంతి అను 90 సంవత్సరాల వృద్ధురాలు శ్రీకాకుళం నుంచి ఉత్సాహంగా పాల్గొని శ్రీకాకులాంధ్రదేవ అంటూ 5 పద్యాలు ఆలపించి అందరికీ స్పూర్తిని కలిగించారని నిర్వాహకులు డబ్బీరు గోవిందరావు, బలివాడ సత్యారావు, కరకవలస గౌరీప్రసాద్, బలివాడ హరిబాబు, సదాశివుని లక్ష్మణ్‌రావు, కుప్పిలి భీమేశ్వరరావు, శేఖరమంత్రి ప్రభాకర్‌రావు తెలిపారు.

## కుమారీశతకం

కుమారీశతకం 1924 లో ప్రచురించ బడినది.. కవి పక్కి వేంకట నారసింహ కవి రచన.

ఈ మొత్తం 64 పేజీల పుస్తకం మన వెబ్ సైట్ లో అప్లోడ్ చేయ బడిందని తెలియ జేయడానికి మేము సంతోషి స్తున్నాము.



# సౌభ్రాతృత్వ పుట —ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ


## జీవనతరంగాలు

13/06/2021 నాడు జీవనతరంగాలు ఆన్లైన్ మీటింగ్ విజయవంతముగా మూడున్నర గంటలు సాగింది. ఈ కోవిడ్ మహమ్మారి వలన భారీ హృదయాలలో ఉన్న మనవారి ని స్వాంతన పరిచే కార్యక్రమము.

శ్రీ శశాంక్ ప్రార్ధన గీతం తో మొదలయ్యి శ్రీ వాడాడ ఉమామహేశ్వరరావు తొలిపకులు తో. తరువాత శ్రీ మోహన్ పాత్రో కరోన బాధితులకు సహాయానికి, కార్యక్రమం గురించి వివరించారు.కోవిడ్ ద్వారా పరమపదించిన వారికి శ్రద్ధాంజలి వీడియో ద్వారా ఘటించారు..శ్రీమతి సంధ్యారాజ్ తన కోవిడ్ సేవలు,అనుభవాలు వివరించారు.


హీలింగ్ సెషన్ లో శ్రీ సాయి అభిషేక్ కెనడా,ఈచ్ వన్ రీచ్ వన్ అంటూ, శ్రీ రమేష్ పట్నాయక్,శ్రీ ప్.సి.పట్నాయక్, శ్రీ కాళీప్రసాద్,శ్రీ Proff. చౌధురి ప్రసాదు, శ్రీ Dr.భీమారావు, శ్రీ చౌదరి తిరుపతి రావు,శ్రీ హరికిషన్ పట్నాయక్,శ్రీ చరణ్ పట్నాయక్ మాట్లాడుతూ తమ అభిప్రాయాలు తెలిపారు.Dr.శ్రీనివాస పట్నాయక్ కోవిడ్ మనేజ్మెంట్ స్లైడ్స్ ద్వారా వివరించారు..ఫైండ్ ఆన్సర్ షో లో చిన్న గేమ్ సరదాగా అందరూ పాల్గొన్నారు.D r .పద్మజపట్నాయక్,కలకత్తా,రోగనిరోధకశక్త పోందిచేందుకు ఆహారం మరియు జాగ్రత్తలు,శ్రీమతి నేహా పట్నాయక్ జుంబ డాన్స్ ద్వారా ఫిట్నెస్స్ టిప్స్, శ్రీమతి జయలక్ష్మి, కోల్కత్తా యోగ,ధ్యానం techiniques ప్రేక్షకులతో ప్రాక్టీస్ చేపించారు.ఆఖరున శ్రీ రమేష్ పట్నాయక్ గారు కార్యక్రమ ముగించారు.


సంధానకర్తలు గా శ్రీమతి రాజేశ్వరీ పట్నాయక్,శ్రీమతి వందన అదివిష్ణు, B.శశాంక్ వ్యవహరించారు.












# శ్రద్ధాంజలి




Karakavalasa Siva Prasad,
Manikonda, Hyderabad

To our beloved husband and father, you were a blessing in our lives and a ray of sunshine around everyone that knew you. Thank you for the memories you gave us to cherish for a life time. We hope you are smiling from the heavens.
- Your loving wife, Madhavi and son, Pranav.



















# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.



## భావి వధువులు

| | |
|---|---|
| పేరు | సౌజన్య |
| ఇంటిపేరు | నాగూర్ |
| తండ్రి పేరు | N. M. K. మోహన్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 5-Aug-1989 |
| నక్షత్రం | ఉత్తర ఫల్గుణి |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి H.S.B.C. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | M.PHRAM |
| ఫోన్ నంబర్. | 9014332862; 9866128091. |

| | |
|---|---|
| పేరు | సాయి మేఘన |
| ఇంటిపేరు | పాలవలస |
| తండ్రి పేరు | పి. శివాజీ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 3-Jan-1998 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5' 2" |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి TCS. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9491769416; 8317683945. |

| | |
|---|---|
| పేరు | వైష్ణవి |
| ఇంటిపేరు | కరాకవాల్సా |
| తండ్రి పేరు | K. సోమేశ్వరో పట్నాయక్ |
| గోత్రం | గౌతమస్య |
| పుట్టిన తేది | 16-May-1993 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 3" |
| రంగు | |
| వృత్తి | PVT. ఉద్యోగి పెప్సికో, హైదరాబాద్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ఫోన్ నంబర్. | 9440482664; 9492570469. |

| | |
|---|---|
| పేరు | సాయి లక్ష్మి |
| ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | K. రామ్ మోహన్ రావు |
| గోత్రం | ఉలికేశ్వర |
| పుట్టిన తేది | 11-Apr-1993 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | POST GRADUATE |
| ఫోన్ నంబర్. | 9752443674, |

| | |
|---|---|
| పేరు | రూపశ్రీ |
| ఇంటిపేరు | డప్పురు |
| తండ్రి పేరు | D. V.రమణ మూర్తి |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 22-Apr-1997 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | 4'11" |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి ప్రాముఖ్యత |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 7013612032; 7382452486. |

| | |
|---|---|
| పేరు | సౌమ్య |
| ఇంటిపేరు | పట్నాయక్ |
| తండ్రి పేరు | రాధా కృష్ణ పట్నాయక్ |
| గోత్రం | కశ్యప్ |
| పుట్టిన తేది | 24-Apr-1995 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 7702453399; 8374713399. |

| | |
|---|---|
| పేరు | విరాజిని పల్లవి పట్నాయక్ |
| ఇంటిపేరు | కరణం |
| తండ్రి పేరు | K. ద్వారకనాథ్ పట్నాయక్ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 18-Apr-1991 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5' 3" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి ఇన్ఫోసిస్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9849699795 / |

| | |
|---|---|
| పేరు | లక్ష్మీ గాయత్రి |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | లేట్ జగ్జిత్ పట్నాయక్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 6-Oct-1990 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5' 2" |
| రంగు | వీట్ |
| వృత్తి | పోషకాహార సలహాదారు |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9347991451 |

| | |
|---|---|
| పేరు | సూర్య శ్రీదేవి |
| ఇంటిపేరు | రౌతుల |
| తండ్రి పేరు | R. వెంకటేశ్వరో |
| గోత్రం | కయూని విశ్వేశ్వర్ |
| పుట్టిన తేది | 15-Sep-1998 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 2" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 6305542048 |

| | |
|---|---|
| పేరు | మౌలిక |
| ఇంటిపేరు | రొంపల్లి |
| తండ్రి పేరు | ఆర్. మన్మధ రావు (మాజీ |
| గోత్రం | గౌతమి |
| పుట్టిన తేది | 1-Jan-1995 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | MA |
| ఫోన్ నంబర్. | 9182188793; 9290462461. |

### మరిన్ని ప్రొఫైల్స్ కొరకు మన ఆన్ లైన్ వివాహ వేదిక చూడండి

లేఖలోని ఈ పేజీల్లో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరుగుతుంది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికి ఉద్దేశించబడింది. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు, దిగువ లింక్ ని సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

ఇంకా సమాచారానికి, సంప్రదించండి:
నరేష్ దశిమంత్రి - 96405 67625

# వివాహ వేదిక



## భావి వరులు

| | |
|---|---|
| పేరు | శివరాం |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | B. రామ్మోహన్ పాత్రో |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 11-May-1982 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యాపార RAVANTH |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | B.COM |
| ఫోన్ నంబర్. | 6301137185; 9866640698. |

| | |
|---|---|
| పేరు | సాయి కౌషిక్ |
| ఇంటిపేరు | వాండ్రంగి |
| తండ్రి పేరు | లేట్ శ్రీనివాస్ హనుమాన్ |
| గోత్రం | ఆత్రేయ |
| పుట్టిన తేది | 15-Jul-1996 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి టెక్నాలన్ నిర్మాణం PVT. |
| పనిచేసే స్థలం | ఆంధ్రప్రదేశ్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 7.38641E+29. |

| | |
|---|---|
| పేరు | శ్రీనివాస్ రావు |
| ఇంటిపేరు | పదాల |
| తండ్రి పేరు | P. చంద్ర మోహన్ రావు |
| గోత్రం | పులి |
| పుట్టిన తేది | 4-Apr-1989 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి హిందూస్తాన్ షిప్యార్డ్ లిమిటెడ్ (DPSU) |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | POST GRADUATE |
| ఫోన్ నంబర్. | 9100867857 |

| | |
|---|---|
| పేరు | శ్రీకాంత్ |
| ఇంటిపేరు | సదాశివుని. |
| తండ్రి పేరు | లేట్ S. కృష్ణ రావు |
| గోత్రం | శ్రీవాత్స |
| పుట్టిన తేది | 22-Jul-1987 |
| నక్షత్రం | మృగశిర |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి TBS. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9723432374 |

| | |
|---|---|
| పేరు | తరుణ్ |
| ఇంటిపేరు | సదాశివుని. |
| తండ్రి పేరు | ఎస్ వి . రామణ |
| గోత్రం | శ్రీవాస్త |
| పుట్టిన తేది | 13-Dec-1990 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | 5' 5" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి విప్రో |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | ME / M.TECH |
| ఫోన్ నంబర్. | 9966075872 |

| | |
|---|---|
| పేరు | శివ |
| ఇంటిపేరు | సదాశివుని. |
| తండ్రి పేరు | చివరి S. రామ్బాబు |
| గోత్రం | శ్రీవత్సవ |
| పుట్టిన తేది | 31-Oct-1991 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 4" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | వ్యాపార బైక్ మెకానిక్ |
| పనిచేసే స్థలం | చోడవరం, అనకాపల్లి.వైజాగ్ |
| విద్యార్హత | 10TH / SSC |
| ఫోన్ నంబర్. | 9100867857 |

| | |
|---|---|
| పేరు | వికాస్ |
| ఇంటిపేరు | దప్పిరు |
| తండ్రి పేరు | D. చిత్రి బాబు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 11-Jul-1988 |
| నక్షత్రం | మృగశిర |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి గంగావరం పోర్ట్ LTD.VIZAG. |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | B.SC |
| ఫోన్ నంబర్. | 9100867857; 9642022431. |

| | |
|---|---|
| పేరు | శ్రీకాంత్ పట్నాయక్ |
| ఇంటిపేరు | పోతుమహంతి |
| తండ్రి పేరు | లేట్ P. నర్సింగ్రావ్ |
| గోత్రం | శ్రీవాస్తవ |
| పుట్టిన తేది | 27-Jun-1986 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | భువనేశ్వర్ |
| విద్యార్హత | DIPLOMA |
| ఫోన్ నంబర్. | 9100867857; 9437178254. |

| | |
|---|---|
| పేరు | సతీష్ |
| ఇంటిపేరు | వప్పంగి |
| తండ్రి పేరు | V. చిత్ర భాను |
| గోత్రం | ఉలిశేశ్వర |
| పుట్టిన తేది | 29-Jun-1990 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 6" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి విన్ HYD. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.SC |
| ఫోన్ నంబర్. | 9100867857; 9441569503; |

| | |
|---|---|
| పేరు | వంశీ కుమార్ |
| ఇంటిపేరు | పలివెల |
| తండ్రి పేరు | పి. సోమరాజు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 21-Mar-1987 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి TECH.PVT |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 9100867857; 9059870849; |

| | |
|---|---|
| పేరు | సాయి ప్రకాష్ |
| ఇంటిపేరు | భోగిల |
| తండ్రి పేరు | లేట్ B. చక్రధరా |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 16-Oct-1990 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5' 6" |
| రంగు | |
| వృత్తి | PVT. ఉద్యోగి ఇసుజు మోటర్స్ (కారు MFG.CO.) - శ్రీ |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | BE / B.TECH |
| ఫోన్ నంబర్. | 7386391364; 9175863681. |

| | |
|---|---|
| పేరు | రాజేష్ |
| ఇంటిపేరు | కందవల్లి |
| తండ్రి పేరు | K. భాస్కర్ రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 30-May-1987 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి క్యాంప్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | ME / M.TECH |
| ఫోన్ నంబర్. | 9392830870; 9703164499. |









# ప్రతిభాస్థలి

## పెన్సిల్ స్కెచ్ చిత్రకారిణి నందిని



రాయపూర్ నుండి చి. కొండవాలాస నందిని, శ్రీ కొండవాలస వెంకటరమణ అడ్వకేట్ కుమార్తె పెన్సిల్ స్కెచెస్ వేయడం లో ప్రత్యేక ప్రతిభ నైపుణ్యం ఉంది.

లేఖ బృందం అభినందనలు మరియు మరిన్ని కళా కృతులు వేయాలని ఆమెను ఆశీర్వదిస్తుంది.
























# ప్రతిభాస్థలి

## రిషాలి పట్నాయక్ - ప్రతిభగల చిత్రకారిణి

ఆమె పి. రూశాలి పట్నాయక్.శ్రీ పొలుమహంతు వెంకట్ పట్నాయక్ బిలాస్ పూర్ గారి  కూతురు.ఆమె అద్భుతమైన స్కెచెస్ చిత్రలేఖనలో ప్రతిభకు అనేక అవార్డులు & సర్టిఫికెట్లు లభించాయి.లేఖ అభినందనలు—జె విసి.బాబు.































# భువన కరణం

## మాటల మాంత్రికుడు

ప్రముఖ సినీ & నాటక రచయిత, శ్రీ గణేష్ పాత్రో గారిజయంతి స్మృతిలో వారిని గుర్తుచేసుకుంటూ...

జననం: జూన్ 22, 1945, పార్వతీపురం, విజయనగరం జిల్లా. భార్యశ్రీమతి లక్ష్మి కుమారి

కీర్తిశేషులు శ్రీ గణేష్ పాత్రో తండ్రి, పార్వతీపురం దగ్గర ఒక చిన్న గ్రామానికి కరణం గా పనిచేసేవాడు. గణేష్ ప్రాథమిక విద్య అక్కడే సాగింది. ఆ గ్రామంలో ఉన్నత పాఠశాల లేనందున, పార్వతీపురంలో ఒక ఇల్లు కొని అందులో బామ్మతో పాటు గణేష్ ను ఉంచి చదివించాడు. తనపై పెద్ద నిఘా లేని సమయాన్ని ఆసరాగా తీసుకొని నాటకాలలో నటించడం ప్రారంభించాడు, పాఠశాల పుస్తకాలతో పాటు సాహిత్యాన్ని కూడా చదవటం ప్రారంభించాడు. ఆ తరువాత వెనువెంటనే కుటుంబం మొత్తం పార్వతీపురానికి మారింది. ఆ కాలంలోని రావిశాస్త్రి స్ఫూర్తితో స్థానిక విశాఖ మాండలికంలో ఛందోబద్ధ కవిత్వం వ్రాయటానికి ప్రయత్నించాడు కానీ అది సఫలం కాలేదు. పీ. యూ. సి పూర్తయిన తర్వాత పై చదువులకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరాడు. అక్కడునప్పుడే విశ్వవిద్యాలయ సాంస్కృతిక సంఘానికి జాయింట్ సెక్రటరీగా నాటకాలు వ్రాయటం, వాటిని రంగస్థలంపై ప్రదర్శించడం ప్రారంభించాడు.

నాటక, సినీరంగ జీవితం :

బాల్యం నుంచీ ఆయనకు సనీమాలంటే పిచ్చి ఇష్టమట. సినిమా చూసి వచ్చాక ఆ సినిమా లోని కొన్ని సన్నివేశాలను తన తోటి పిల్లలచే ఊళ్ళో చేయించేవారట. తను కూడానటించేవారట. ఆయన మొదట రచనలు పార్వతీపురం లోనే రూపు దిద్దుకున్నాయి. ఆనాడు పార్వతీపురం లో నాటకరంగాన నటులుగా దర్శకులుగా పేరుపడ్డ శ్రీ సోమాన సూర్యనారాయణ శ్రీఓలేటి బుచ్చిబాబు పరిచయం తో నాటకరచయితగా నిలదొక్కుకున్నారు. చదువయ్యాక టెలిఫోన్ ఎక్చేంజ్ ఆపరేటర్ ఉద్యోగం చలనచిత్ర రంగం లో అడుగు పెట్టేవరకే చేశారు. ఆయనకు మామగారు ఆంధ్ర విశ్వవిద్యాలయం లో స్టేజ్ డైరెక్టర్ పదవి అప్పట్లో నిర్వహించారు. కొడుకు పుట్టాల నాటికతో యావద్భారతదేశంలో కీర్తి లభించింది. ఆ నాటిక అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమై, ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమైంది. 1970 ప్రాంతంలో రచన ప్రారంభించిన గణేష్ పాత్రో అయిదేళ్ళ కాలంలో ప్రథమ శ్రేణి నాటకకర్తగా పేరు తెచ్చుకున్నాడు. రచనలు చాలా తక్కువే అయినా, వ్రాసిన ప్రతి నాటికా, నాటకము రంగస్థలం మీద రక్తి కట్టి రసజ్ఞుల మెప్పుపొందింది. కథా వస్తువును పరిగ్రహించడంలో, కథనంలో, పాత్రచిత్రణలో, సన్నివేశాల మేళవింపులో, మాటల కూర్పులో నిత్య నూతన పరిమళాన్ని వెదజల్లిన ప్రతిభాశాలి గణేష్ పాత్రో. సంఘటనల ద్వారా సమస్యను శక్తివంతంగా ఆవిష్కరించటం ఈయన రచనా విధానంలో ప్రత్యేకత. మృత్యుంజయుడు, తెరచిరాజు, తరంగాలు, అసురసంధ్య నాటకాలూ, కొడుకు పుట్టాల, పావలా, లాభం, త్రివేణి, ఆగండి! కొంచెం ఆలోచించండి మొదలైన నాటికలు ఆంధ్ర ప్రేక్షకుల అభిమానాన్ని దోచుకున్న ఉత్తమ రచనలు.

పావలా నాటిక అప్పట్లో మంచి పేరు ఆయనకు తెచ్చిపెట్టింది. ఆ తరువాత అడివంటుకుంది నాటిక అంతకంటే ఎక్కువ పేరు తెచ్చింది. సినిమా రంగంలో పాత్రోచితమైన సభాషణలు రాయాలంటే పాత్రో గారికే సాధ్యమన్న స్థాయి కివదిగారు. ఆయన సంభాషణల్లో ఉత్తరాంధ్ర మాండలికం చాలా చక్కగా వీనులవిందుగా అమరిపోయేది. ఆయన సినిమాల్లో పార్వతీపురం చుట్టుపక్కల సామెతలు కొల్లలుగా పలికించేవారు గణేష్ పాత్రో.

1970 నుండి 1990ల వరకు అనేక సినిమాలకు సంభాషణలు, కథను అందించాడు. పదిహేనేళ్ళ తర్వాత తిరిగి సినీరంగానికొచ్చి సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు సంభాషణలు సమకూర్చాడు. "హలో గురూ ప్రేమకోసమేరా ఈ జీవితం" నిర్ణయం సినిమాలో పాట రాశాడు.

ఈయన సినీ సంభాషణలు సమకూర్చిన చిత్రాల్లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నిర్ణయం, సీతారామయ్య గారి మనవరాలు, రుద్రవీణ, తలంబ్రాలు, ప్రేమించు పెళ్ళాడు, మయూరి, మనిషికో చరిత్ర, గుప్పెడు మనసు, ఇది కథ కాదు, మావల్లెలో గోపాలుడు ఇలా పలు హిట్ చిత్రాలు ఉన్నాయి.

రచయితగా పనిచేసినిన సినిమాల పాక్షిక జాబితా :

సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (2013) (సంభాషణలు, శ్రీకాంత్ అడ్డాలతో కలిసి) , 9 నెలలు (2001) , నిర్ణయం (1991) (సంభాషణలు, పాటలు) సీతారామయ్య గారి మనవరాలు (1991) రుద్రవీణ (1988) గౌతమి (1987) తలంబ్రాలు (1986) ప్రేమించు పెళ్ళాడు (1985) మయూరి (1984+మనిషికో చరిత్ర (1984) గుప్పెడు మనసు (1979) (సంభాషణలు) ఇది కథ కాదు (1979) మరో చరిత్ర (1978) అత్తవారిల్లు (1976)



కేన్సర్ వ్యాధితో బాధపడుతూ చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందిన గణేష్ పాత్రు 69 ఏళ్ళ వయసులో 2015, జనవరి 5 సోమవారం ఉదయం కన్నుమూశాడు.

విజయనగరం జిల్లా పార్వతీపురంలోని బైపాస్ రోడ్డుకు గణేష్‌పాత్రో రోడ్డుగా నామకరణం చేయబడింది. . గణేష్ పాత్రో మార్గ్ ప్రారంభోత్సవం సుప్రసిద్ధ సంగీత దర్శకులు శ్రీ ఆర్. పి. పట్నాయక్ గారి చేతుల మీద జరిగింది. ఇద్దరూ మనవారు కావడం మనకెంతో గర్వకారణం. -

*సేకరణ - జె వి చంద్రబాబు*






# మన సంపదలు

## దైవప్రార్ధన

గజాననం భూత గణాధి సేవితమ్

కపిత్థ జంబూ ఫల సార భక్షితమ్

ఉమా సుతం శోక వినాశ కారణమ్

నమామి విఘ్నేశ్వర పాద పంకజమ్

Gajananam bhootha Ganaadhi sevitham

Kapittha jamboo phalasaara bakshitam |

Umaasutham soka vinaasha kaaranam

Namaami Vigneshwara paada pankajam |

## ఖగోళంలో మార్పులు ఈ జులై 2021 నెలలో

జ్యోతిషశాస్త్రం ప్రకారం, గ్రహాల కదలిక ఒక వ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. గ్రహాల మార్పు మరియు వాటి ప్రభావాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. ఈ విషయంలో లేఖ పాఠకులకు జూలై 2021 లో గ్రహాల గమనాన్ని ఈ సంపాదకీయం ద్వారా తెలియబరిచ దలచాము.

భూమి నుండి చూసినట్లయితే సూర్యుడు, చంద్రుడు మరియు గ్రహాలన్నీ గ్రహణం వెంట కదులుతున్నట్లు కనిపిస్తాయి. మరింత ఖచ్చితంగా, గ్రహణం అనేది ఒక సంవత్సరం వ్యవధిలో నక్షత్రాల మధ్య సూర్యుడి స్పష్టమైన మార్గం. (వాస్తవానికి, ఇది సూర్యుని గురించి కదిలే భూమి, మరియు ఇతర మార్గం కాదు, కానీ మన కక్ష్య కదలిక కారణంగా, సూర్యుడు సుదూర నక్షత్రాల నేపథ్యంలో కదులుతున్నట్లు అనిపిస్తుంది.) గ్రహాలు సరిగ్గా పరిభ్రమణం మీద ఉండవు, కానీ అవి ఎల్లప్పుడూ దానికి దగ్గరగా ఉంటాయి.

జూలై 2021 లో నాలుగు గ్రహాలు తమ రాశిచక్రాలను మారుస్తాయి. ఈ నాలుగు గ్రహాలలో బుధ, సూర్యుడు, అంగారకుడు మరియు శుక్రుడు ఉన్నారు. వీటిలో, బుధ గ్రహం ఈ నెలలో రెండుసార్లు తన రాశిచక్రం మారుతుంది. నెల ప్రారంభంలో, మొదట బుధుడు దాని స్వంత చిహ్నం జెమినిలోకి ప్రవేశిస్తాడు, తరువాత ఈ నెల చివరిలో బుధుడు మూన్ సైన్ క్యాన్సర్‌కు వెళతాడు. ఈ నాలుగు గ్రహాల రాశిచక్రం యొక్క మార్పు అన్ని రాశిచక్ర గుర్తులపై శుభ మరియు అశుభంగా ఉంటాయి.

ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఈ నెలలో సూర్య దేవుడు క్యాన్సర్‌కు వెళతారు, వీనస్ మరియు మార్స్ లియో సంకేతంలోకి ప్రవేశిస్తారు. సూర్య భగవానుడి రాశిచక్రం యొక్క మార్పును సంక్రాంతి అంటారు. అంటే జూలై నెలలో కర్కా సంక్రాంతి 16 న జరుపుకుంటారు.

*- డబ్బీరు చంద్రమౌళి పట్నాయక్*

## హఠ యోగా

బ్రహ్మణ్ సంపూర్ణ సత్యం అని చదివిన తరువాత, ఒకరు లోపల సత్యాన్ని చూడటానికి మరియు ఆత్మ సాక్షాత్కారము పొందటానికి మార్గము తెలుసుకోవాలని ఆశించవచ్చు. స్వీయతను చూడటానికి మరియు విముక్తి పొందటానికి ఏమైనా పద్ధతులు ఉన్నాయా అని శోధించవచ్చు. యోగా ఆత్మ సాక్షాత్కారానికి ఉత్తమ మార్గముగా చెప్పబడింది. భక్తి, జ్ఞాన, కర్మ మార్గాలు విముక్తి పొందడానికి మార్గాలు గాని, యోగ అత్యంత శీఘ్రమైన మార్గముగా పేర్కొనబడినది. అందుచే యోగ అత్యుత్తమ మార్గము. దీనినే రాజ యోగ అని హఠ యోగ అని చెప్పెదరు. యోగ ద్వారా విముక్తి పొందడానికి ఒక సద్గురు అవసరము ఉన్నది. ఆధునిక ప్రజలు అనుకున్నట్లుగా, యోగా కేవలం మంచి ఆరోగ్యం కోసం చేసే వ్యాయామాలు కాదు. ఇది మానవ జీవితం యొక్క అంతిమ లక్ష్యాన్ని సాధించడానికి మార్గం, ఇది మోక్షాన్ని సాధించడానికి సాధనం. మహర్షి పతాంజలి యోగ సూత్రాలు గ్రంధములో యోగాని 8 స్థాయిలలోనిర్ణీతము చేసెను. యోగ చూడామణి, జబాలా దర్శనం, మరియు యోగా సిఖ వంటి ఉపనిషత్తులలో చర్చించబడిన యోగా, పతంజలి మహర్షి ద్వారా ప్రజాదరణ పొందింది. గురు పరంపరలో గురువులు బోధించే యోగాకు అనేక మార్గాలు మరియు వైవిధ్యాలు ఉన్నాయి.


ఆత్మ సాక్షాత్కారము పొందడానికి, గురువు నుండి శిష్యుడు శరణాగతిని పొందవలసి ఉంటుంది. ప్రారంభంలో ఒక గురువు లభించక పోయినా శిష్యుడు గ్రంధములని, వీడియోలని అభ్యసించి సాధన కొనసాగించినచో గురువు శిష్యుడి జీవితములో ప్రవేశించును. శిష్యుడు సిద్ధాముగా ఉన్నప్పుడు గురువు తప్పక లభించును. హఠ యోగా యొక్క 8 భాగములు యమ, నియమ, ఆసన, ప్రాణాయామం, ప్రతత్యాహారా, ధరణ, ధ్యాన మరియు సమాధి. యోగాలో యమమును, నియామాలను అనుసరించాల్సిన అవసరం ఉంది. యమములు నైతిక నియమాలు, అవి అహింసా, సత్య, అస్తియా (దొంగబుద్ధి లేకుండా ఉండుట), బ్రహ్మచర్య, మరియు అపరిగ్రాహ (భౌతిక ధనానికై ఆశ లేకుండుట).నియమములు ఐదు. అవి పరిశుభ్రత (మనస్సు, శరీరము), ఆనందము, తపస్సు, స్వాధ్యాయము, భగవంతునియందు చిత్తము లగ్నము చేయడం. ఎన్నో రకముల యోగాసనములు ఉన్నవి. అన్ని ఆసనములు వచ్చి ఉండక్కరలేదు. పద్మాసనం లేదా సుఖసానాలో గంటలు తరబడి కదలకుండా కూర్చోగలగడం ప్రాథమిక అవసరం. ఆసనాలు దీని కోసం శరీరాన్ని సిద్ధం చేస్తాయి. ప్రాణాయామం అనగా ప్రాణ (శ్వాస) నియంత్రణ. శ్వాసను నియంత్రించడములో అనేక పద్ధతులు ఉన్నాయి. శ్వాస నియంత్రణలో పూరకా, రేచకా మరియు కుంభక దశలు ఉన్నాయి, ఇవి ఉపనిషత్తులలో కొన్ని మార్గాల్లో చేయాలని సూచించబడ్డాయి. బ్రహ్మణ్ అంతర్గతముగా ఉన్నందున, యోగాలో బాహ్య ఇంద్రియాల నుండి విడివడాలి. సాధారణంగా కళ్ళు మూసుకోవడం ద్వారా మరియు నిశ్శబ్ద ప్రదేశంలో కూర్చోవడం ద్వారా సాధన చేస్తారు. ఇంద్రియప్రవృత్తులను (చూడడం, వినడం వంటివి) వాటికి లక్ష్యాలు అయిన వస్తువులనుండి నివర్తింపజేయడమే ప్రత్యాహారం. మనస్సును కదిలించకుండా, ఒకే కోణాల ఏకాగ్రతను సాధించడం ధరణం. సాధారణ మనిషి యొక్క మనసు నిశ్చలమైనది. దీనిని ఒకే కోణములో లగ్నము చేయడమే ధారణము. ఈ సాధనలో బ్రహ్మణ్ అంటే తెలుసుకోవడము సర్వవిజ్ఞానము సాదించడము లక్ష్యముగా ఉండవలెను. మనస్సు యొక్క అన్ని ఆలోచనలను నిశ్శబ్దం చేయడం మరియు అంతర్గత నిశ్శబ్దం యొక్క స్థితి గతులు లోతుగా అన్వేషించడం ధ్యానం. సమాధి అనేది యోగి యొక్క చివరి దశ, ఇక్కడ ఈ దశను సాధించిన వారు అది వివరించలేని విషయం అని వర్ణించారు. ఈ దశలో మనస్సు పూర్తిగా పడిపోతుంది, మరియు యోగి బ్రహ్మణ్ సాక్షిని మాత్రమే నిర్వహిస్తాడు. యోగా యొక్క ఈ వివరణ యోగా సాధన చేయడానికి సరిపోదు కానీ, ఇది ఆసక్తి కోసం ఉన్న వారికి ఒక అవలోకనాన్ని ఇస్తుంది. తదుపరి శీర్షికలలో యోగ గురించి మరిన్ని విషయములు పొందు పరచబడును.



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*


## భక్తిలీల

బూరవెల్లి, ఉత్తరవిశాఖజిల్లా వాసి పోలాకి శ్రీనివాసరావుగారు 1950 సం లో రాసిన భక్తిలీల (శ్రీ త్రినాథమహిమ) నాటకం ఆంధ్రమహిళ లో సీరియల్ గా ప్రచురితమైనది. చాలా బాగుంది. ఈ భక్తిలీలను పంపినవారు శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారు. ఇది ఐక్యవేదిక వెబ్ సైట్ లో పెట్టాము. అలాగే 1950 లలో ప్రచురించిన శ్రీ శ్రీ శ్రీ త్రినాథవ్రత కల్పము ఎవరి వద్దనైనా ఉన్నచో తెలియ పరచ గలరు.


సీరియల్ నాటిక
భక్తిలీల
పి. శ్రీనివాసరావు
రంగము ౧.
17

## మూడు సాంస్కృతిక గ్రంధాలు

కీ.శే బగ్గాం సన్యాసప్పన్నగారు రాసిన మూడుగ్రంధాలూ పిడియఫ్ లు వారి మనవడు మానాపురం సురేంద్రగారు పంపారు.. ఈ మూడు గ్రంధాలను ఐక్యవేదిక వెబ్ సైట్ లో పెట్టాము.



# ఐక్యవేదిక విశేషాలు

## ఐక్యవేదిక 1 సంవత్సరం పూర్తి

మొట్టమొదటి ఐక్యవేదిక శనివారం ఆన్ లైన్ సమావేశం సరిగ్గా ఒక సంవత్సరం క్రితం, ఈ రోజున, జూలై 4, 2020 న జరిగింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, మా బృందం ఆదివారం, జూలై 4, 2021 న యువత కోసం పోటీలతో హైలైట్ చేయబడిన ప్రత్యేక సెషన్ ను నిర్వహించనుంది.

లేఖ యొక్క తదుపరి సంచిక గత ఏడాదిలో మా ప్రయాణాన్ని కవర్ చేసే ప్రత్యేక అనుబంధాన్ని కలిగి ఉంటుంది.

## కార్యకలాపాల వార్తలు

శిష్టకరణం ఐక్యవేదిక జూన్ నెలలో కేవలం 2 వారాంతపు సమావేశాలు మాత్రమే నిర్వహించింది, కానీ మన సమాజానికి ఐక్యవేదిక అందిస్తున్న సేవల దృక్పథంలో రెండూ చాలా ముఖ్యమైనవి.

జూన్ 12న జరిగిన సమావేశంలో, ఒకరి కెరీర్ లో పురోగతి సాధించడానికి అవసరమైన వివిధ నైపుణ్యాలు చర్చా అంశంగా ఉన్నందున యువత మంచి సంఖ్యలో పాల్గొన్నారు. జూన్ 19 సమావేశం SKIV వెబ్ సైట్ పై చర్చించడం జరిగింది, సభ్యులు ప్రస్తుత మరియు రాబోయే ఫీచర్ల గురించి మరియు ఒక ఉత్తేజకరమైన మరియు డైనమిక్ వెబ్ సైట్ ను నిర్వహించడంలో వారందరూ ఎలా భాగస్వాములు కాగలరో తెలుసుకున్నారు.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## ఐక్యవేదిక / లేఖ జట్టు



**నరేష్ దశిమంత్రి**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ముఖ్య కరస్పాండెంట్
వివాహ వేదిక - ప్రాథమిక ప్రతినిధి
96405 67625



**బాల గంగాధర్ మంత్రి**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
లేఖ - ప. బెంగాల్ కరస్పాండెంట్
90467 86101



**అనంత ప్రసాద్ డొంకాడ**
లేఖ - ఉప సంపాదకులు
99634 36716
globalsistakaranam@rediffmail.com



**నరసింహారావు మంత్రి**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ముఖ్య కరస్పాండెంట్
నైపుణ్యాలు/వ్యవస్థాపకత్వం - ప్రాథమిక ప్రతినిధి
87127 15448



**మహేశ్వర్ నాగుమంత్రి**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
లేఖ - ఛత్తీస్ గఢ్ కరస్పాండెంట్
98930 31580



**డబ్బీరు చంద్రమౌళి పట్నాయక్**
లేఖ - ఉప సంపాదకులు
70139 42649
chandramouli2778@gmail.com



**రవి కరకవలస**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - సహ సంపాదకులు
సభ్యుల డేటా - ప్రాథమిక ప్రతినిధి
96522 33372, GE.Kravi@gmail.com



**శ్రీనివాస లుంబూరు**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
లేఖ - ఛత్తీస్ గఢ్ కరస్పాండెంట్
78694 79400



**అవిలాల శ్రీధర్**
లేఖ - ఉప సంపాదకులు & ఆంధ్ర ప్రదేశ్ కరస్పాండెంట్
70757 35811



**సురేష్ డబ్బీరు**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
ఆన్ లైన్ సమావేశాలు - ముఖ్య సమన్వయకర్త
96749 74097, d.suresh.k@gmail.com



**సత్యనారాయణ మూర్తి పి.**
లేఖ - ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ కరస్పాండెంట్
95058 13468




**సదాశివుని లక్ష్మణ రావు**
లేఖ - గౌరవ సంపాదకులు
92477 83307



**చంద్రబాబు జేవీ**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - సహ సంపాదకులు
80748 00939,
jvcbabu@gmail.com



**భరత్ వికాస్**
ఐక్యవేదిక కోర్ టీం సభ్యులు
సోషల్ మీడియా/వెబ్ సైట్ - కంటెంట్ సమన్వయకర్త
82976 71717



**రమాకాంత్ ఉరిటి**
లేఖ - డిజైనర్
70131 07433



**నరహరినాథ్ శేఖరమంత్రి**
కోర్ డిజిటల్ టీమ్ సభ్యులు
లేఖ - ముఖ్య సంపాదకులు & ప్రచురణ కర్త
వెబ్ సైట్/సోషల్ మీడియా - ప్రాథమిక ప్రతినిధి
98814 03533, naraharinath@hotmail.com



**అంపాలం రాజేష్ కుమార్**
సోషల్ మీడియా/వెబ్ సైట్ - కంటెంట్ సమన్వయకర్త
95058 13468

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరువున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.